


# విభారె తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి శనివారం 22-10-2022 సంపుటి : 04 సంచిక : 56 పేజీలు : 4 వెల : రూ 3-00


# జలవనరుల శాఖ, పోలవరం పనులపై సీఎం జగన్ సమీక్ష



తాడేపల్లి: ఏపీలో జలవనరుల శాఖ, పోలవరం ప్రాజెక్టు పనులపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఈ సమావేశంలో పోలవరం ప్రాజెక్టులోని ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ (ఈసీఆర్ఎఫ్)లో కోతకు గురైన ప్రాంతంలో చేపట్టే పనుల ప్రణాళికపై అధికారులతో సీఎం చర్చించారు. ప్రస్తుత పరిస్థితులను అధికారులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు వివరించారు. ఇప్పటికీ గోదావరిలో వరద కొనసాగుతోందని, ప్రస్తుతం రెండున్నర లక్షల క్యూసెక్కుల వరదనీరు ఉందని అధికారులు తెలిపారు. ఈసీఆర్ఎఫ్ డ్యాంలో ఎలాంటి పనులు చేపట్టాలన్నా ముందు కోతకు గురైన ప్రాంతంలో పరీక్షలు చేయాలని.. ఆ పరీక్షల్లో వెల్లడైన అంశాలు, దాని తర్వాత డిజైన్ల ఖరారు పూర్తయితే కానీ చేయలేమని పేర్కొన్నారు. కోతకు గురైన ప్రాంతంలో పరిస్థితులు, డయాఫ్రం వాల్ పటిష్టతపై నిర్ధారణల కోసం పరీక్షలు నవంబర్ మధ్యంతరం నుంచి మొదలవుతాయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. వీటి తుది నిర్ణయం రావడానికి డిసెంబరు నెలాఖరు వరకూ పట్టే అవకాశం ఉందని, ఆ తర్వాత సీడబ్ల్యూసీ డిజైన్లు, మెథడాలజీ ఖరారు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ పరీక్షలు నడుస్తున్న సమయంలోనే మరోవైపు దిగువ కాఫర్‌డ్యాం పూర్తిచేస్తామని పేర్కొన్నారు. దిగువ కాఫర్ డ్యాం పూర్తికాగానే ఆ ప్రాంతంలో డీ వాటరింగ్ పూర్తిచేసి, డిజైన్ల మేరకు ఈసీఆర్ఎఫ్ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈలోగా ఆర్అండ్ఆర్ పనుల్లో ప్రాధాన్యతగా క్రమంలో నిర్దేశించుకున్న విధంగా 41.15 మీటర్ల వరకూ సహాయ పునరావాస పనులు పూర్తిచేయడంపై దృష్టిపెట్టాలని అధికారునలు సీఎం జగన్ ఆదేశించారు.:'ఉత్తరాంధ్ర టీడీపీ నేతలకు సిగ్గుందా..ఏ ముఖం పెట్టుకొని అడుగుతారు'గోదావరిలో నిరంతరం ప్రవాహం1990 తర్వాత అత్యధికంగా వరద జులై 18న అత్యధికంగా 25.92 లక్షల క్యూసెక్కుల వరద. ఆగస్టు 14న కూడా 15.04 లక్షల క్యూసెక్కుల వరద. ఆగస్టు 19న 15.92లక్షల క్యూసెక్కుల వరద. సెప్టెంబరు 16న 13.78 లక్షల క్యూసెక్కుల వరద. ఇప్పటికీ రెండున్నరల లక్షల క్యూసెక్కులకు పైగా వరద. 1990లో 355 రోజుల ప్రవాహం. 7,092 టీఎంసీల నీరు సముద్రంలో కలయిక. 1994లో 188 రోజుల వరద, 5,959 టీఎంసీల నీరు సముద్రంలో కలయిక. 2013లో 213రోజుల వరద, 5,921 టీఎంసీల నీరు సముద్రంలోకి. 2022లో 136 రోజుల వరద, 6,010 టీఎంసీల నీరు సముంద్రంలోకి. కృష్ణానదిలో కూడా 1164.10 టీఎంసీల నీరు సముద్రంలోకి. వంశధారలోకూడా వరద జలాలు, 119.2 టీఎంసీలు సముద్రంలోకి నాగావళి ద్వారా 34.8 టీఎంసీలు సముద్రంలోకిపెన్నా నుంచి 92.41 టీఎంసీలు సముద్రంలోకి. ఇంకా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఫ్లగ్ కుషన్ పెట్టుకోగా రిజర్వాయర్లు అన్నింటిలో దాదాపు 90శాతం నీటి నిల్వ. గొట్టా బ్యారేజీ నుంచి హిరమండలం రిజర్వాయర్‌కు లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు టెండర్లు ప్రక్రియ ప్రారంభం. డిసెంబరులో శంకుస్థాపనకు ఏర్పాట్లు. విజయనగరం జిల్లా తారక రామ తీర్థసాగర్ పనులు నవంబర్‌లో ప్రారంభిస్తామని అధికారులు వెల్లడించారు. సీఎం ఆదేశాలమేరకు మహేంద్ర తనయ పనులు పునరుద్ధరణకు అన్నిరకాల చర్యలు తీసుకున్నామని తెలిపారు. రూ. 852 కోట్లతో రివైజ్డ్ ఎస్టిమేట్స్ చేసి త్వరలో టెండర్ ప్రక్రియను ఖరారు చేస్తామని, అవుకు టన్నెల్ పనులు కూడా పూర్తికావొస్తున్నాయని పేర్కొన్నారు. ప్రాజెక్టుల నిర్వహణపై ప్రత్యేక దృష్టివెలిగొండ టన్నెల్ -2లో మిగిలి ఉన్న 3.4 కిలోమీటర్ల సొరంగం పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని సీఎం జగన్ ఆదేశించారు. కృష్ణానదిలో ప్రకాశం బ్యారేజీ దిగువన బ్యారేజీ నిర్మాణాన్ని ప్రాధాన్యతగా తీసుకోవాలన్నారు. వీటన్నింటితోపాటు రిజర్వాయర్లు, నీటి ప్రాజెక్టుల నిర్వహణపై ప్రత్యేక దృష్టిపెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అవసరమైన సిబ్బందిని నియమించుకోవడంతోపాటు, నిర్వహణపై ఒక కార్యాచరణ రూపొందించాలని, క్రమం తప్పకుండా నిర్వహణ పనులు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సీఎం ఆదేశాల మేరకు కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు కూడా జూన్ కల్లా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. లిఫ్ట్ స్కీంల నిర్వహణ కోసం ఎస్ఓపీఏళ్లకొద్దీ నిర్వహణ సరిగ్గా లేక చాలా ఎత్తిపోతల పథకాలు మూలన పడుతున్నాయని అధికారులు తెలిపారు. అయితే వీటి నిర్వహణపై ఒక ఎస్ఓపీ రూపొందించాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత ఎత్తిపోతల పథకాల పరిధిలో రైతులను కమిటీలుగా ఏర్పాటుచేసి వారి పర్యవేక్షణలో ఈ ఎత్తిపోతల పథకాలు నడిచేలా తగిన ఆలోచనలు చేయాలని పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న మంచి విధానాలను గుర్తించి వాటిపై కసరత్తు చేయాలని, ప్రభుత్వం నుంచి ఒక కార్పస్ ఫండ్ ఏర్పాటయ్యేలా చూడాలన్నారు. కరెంటు బిల్లులను ప్రభుత్వమే చెల్లిస్తున్నందున, నిర్వహణ రైతుల పర్యవేక్షణలో సమర్థవంతంగా నడిచేలా తగిన అవగాహన, వారికి శిక్షణ ఇప్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశానికి జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు, జలవనరులశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, నీటిపారుదలశాఖ ఈఎన్‌సీ సి నారాయణరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ఉత్తరాఖండ్‌లో ప్రధాని మోడీ పర్యటన

## కేదార్‌నాథ్‌లో ప్రత్యేక పూజలు



హరిద్వార్,అక్టోబర్21: ప్రధాని నరేంద్ర మోడీ ఉత్తరాఖండ్ రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన కేదార్‌నాథ్ ఆలయాన్ని సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాని మోడీ రాకతో కేదార్‌నాథ్, బద్రీనాథ్ ఆలయాలను సుమారు రెండు క్వింటాళ్ల పూలతో సుందరంగా అలంకరించారు. ఆలయం సందర్శన నేపథ్యంలో మోడీ సంప్రదాయ పహాడీ దుస్తుల్లో కనిపించారు. హిమాచల్ ప్రదేశ్‌లోని చంబా మహిళలు తయారు చేసిన దుస్తులను ఆయన ధరించారు. అయితే ప్రధాని మోడీ కేదార్‌నాథ్‌ను సందర్శించడం ఇది ఆరోసారి. ఆలయ సందర్శన నేపథ్యంలో రోప్‌వే ప్రాజెక్టుకు మోడీ శంకుస్థాపన చేయనున్నారు. గౌరీ కుండ్ నుంచి కేదార్‌నాథ్, గోవింద్‌ఘట్ నుంచి హేమకుండ్ సాహిబ్‌లను కలుపుతూ రెండు కొత్త రోప్‌వే ప్రాజెక్టును అందుబాటులోకి రానున్నాయి. 3,400 కోట్లతో కేంద్ర సర్కార్ కొత్త రోప్‌వే ప్రాజెక్టులను చేపడుతోంది. ఇక్కడ జరుగుతున్న పలు అభివృద్ధి పనులను మోడీ పరిశీలించనున్నారు. అలాగే ఆదిగురువు శంకరాచార్యుల సమాధి స్థలాన్ని సందర్శించారు. కేదార్‌నాథ్‌లోని మందకి అస్తపథం, సరస్వతీ అస్తి పథాలను పరిశీలించారు. ప్రధాన పర్యటన నేపథ్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇక్కడ రెండు రోజుల పాటు మోడీ పర్యటన కొనసాగనుంది. ఉత్తరాఖండ్ రాష్ట్రంలో మోడీ రెండు రోజుల పర్యటనలో భాగంగా వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల పనులను పరిశీలించనున్నారు. ఇందుకు సంబంధించి వివరాలు అధికారులను అడిగి తెలుసుకోనున్నారు. గౌరీకుండు నుంచి కేదార్‌నాథ్ 9.7 కిలోమీటర్ల రోప్‌వే ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టనున్నారు. కాగా, అంతకు ముందు డెహ్రాడూన్‌లోని జాలీ గ్రాంట్ ఎయిర్‌పోర్టుకు ఉదయం ప్రత్యేక విమానాంలో చేరుకున్నారు. మోడీ రాక సందర్భంగా ఆ రాష్ట్ర గవర్నర్ గుర్మీత్ సింగ్, ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఘన స్వాగతం పలికారు.

# నేను చెప్పింది నిజమో, కాదో.. చంద్రబాబును అడగండి: మంత్రి బొత్స



అనకాపల్లి: అనాదిగా ఉత్తరాంధ్ర ప్రాంతం వెనకబడి ఉందని, వికేంద్రీకరణతో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. దేశంలో ఏ ప్రాంతానికైనా వలసలు ఉత్తరాంధ్ర నుంచే జరుగుతున్నాయని, అక్షరాస్యతలోనూ ఈ ప్రాంతం వెనుకబడి ఉందన్నారు. వికేంద్రీకరణకు మద్దతుగా అనకాపల్లిలో శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పరిపాలన వికేంద్రీకరణ ప్రభుత్వ విధానమని పేర్కొన్నారు. విశాఖ పరిపాలన రాజధాని అనేది ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజల ఆకాంక్ష అని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పరిపాలన రాజధానిని అందరూ నిలబెట్టుకోవాలని.. అప్పుడే మిగతా ప్రాంతాలతో సమానంగా తమ ప్రాంతం ఎదగగలదని తెలిపారు. చంద్రబాబు ఐదేళ్ల కాలంలో అమరావతికి రూ. 6,000 కోట్లు ఖర్చు చేశారని, అందులోనూ రూ. 4,500 కోట్లు అప్పు చేసి ఖర్చు చేశారని ప్రస్తావించారు. మిగతా 1,500 కోట్లలో వెయ్యి కోట్లు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ఇక పోతే చంద్రబాబు తన అయిదేళ్ల కాలంలో కేవలం 500 కోట్ల రూపాయలు మాత్రమే బడ్జెట్ నుంచి అమరావతికి ఖర్చు చేశారని గుర్తు చేశారు. అమరావతిని పూర్తిస్థాయిలో ఖర్చు చేయాలంటే ఐదు నుంచి ఆరు లక్షల కోట్లు ఖర్చు అవుతుందని మంత్రి తెలిపారు. పరిపాలన రాజధానిగా విశాఖ వద్దనడానికి చంద్రబాబుకు సిగ్గుండాలని మంత్రి బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. విశాఖ పరిపాలన రాజధానిగా ఎందుకు వద్దంటున్నారో ఉత్తరాంధ్ర టీడీపీ నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఉత్తరాంధ్ర టీడీపీ నేతలకు సిగ్గుందా అని, ఏ మొహం పెట్టుకొని మళ్ళీ ఎన్నికల్లో పోటీ చేస్తారని ప్రశ్నించారు. ఒకే సామాజిక వర్గానికి రాష్ట్ర సంపద దోచిపెట్టడానికి చంద్రబాబు ప్రయత్నించారని, అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలనేది సీఎం జగన్ విధానమని స్పష్టం చేశారు.'అమరావతిలో భవనం నిర్మించాలంటే 110 నుంచి 135 అడుగుల లోతు పునాది కోసం తవ్వాలి. అమరావతి రైతులు భూమిని రియల్ ఎస్టేట్ తరహాలో ఇచ్చారు. బడ్జెట్ మొత్తం, జీతాలు సంక్షేమ కార్యక్రమాలకే సరిపోతుంది. నేను చెప్పింది అబద్ధమో.. నిజమో చంద్రబాబు, యనమల రామకృష్ణుడు చెప్పాలి. నేను చెప్పింది అబద్ధం అయితే తలదించుకుంటాను. విభజన చట్టంలోనే ఉత్తరాంధ్ర వెనుకబడిన ప్రాంతమని చెప్పారు. విశాఖకు పరిపాలన రాజధానిగా అన్ని అర్హతలు ఉన్నాయి. ఏ సినిమా నటుడు వచ్చినా ప్రజలు చూడడానికి వస్తారు. పవన్ కళ్యాణ్ వచ్చినంత మాత్రాన రాజధానిపై ఉత్తరాంధ్ర ప్రజల మనసు మారదు. చనిపోయిన సిల్క్ స్మిత వచ్చినా ఇంతకంటే ఎక్కువమంది వస్తారు. పాదయాత్రకు శాంతియుత పద్ధతిలో నిరసన తెలియజేయాలి. ఇప్పటి నుంచే కార్యాచరణ సిద్ధం చేసుకోవాలి. పాదయాత్ర జరుగుతున్న సమయంలో బైక్ ర్యాలీలు, నిరసనలు తెలపడం, నల్ల బ్యాడ్జీలు ధరించడం, స్వచ్ఛందంగా షాపులు మూసివేయడం, బంద్ నిర్వహించడం వంటివి జేఏసీ చేయాలి. జేఏసీ తలపెట్టిన ఏ కార్యక్రమానికైనా మేము మద్దతుగా ఉంటాం' అని బొత్స సత్యనారాయణ అన్నారు.

## మనకు నాయకుడు ఒక్కడే.. మన నాయకుడి నినాదం ఒక్కటే

గుంటూరు: మేనిఫెస్టోలో చెప్పిన ప్రతీ హామిని నెరవేర్చిన వ్యక్తి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. మనకు నాయకుడు ఒక్కడే.. మన నాయకుడి నినాదం కూడా ఒక్కటేనని, అదే సంక్షేమం అని వ్యాఖ్యానించారు. పదేళ్లు ఎన్నో కష్టాలు పడి అధికారంలోకి వచ్చాం. మేనిఫెస్టోలో చెప్పిన ప్రతీ హామీని నెరవేర్చిన వ్యక్తి సీఎం జగన్. మన నాయకుడు చేసిన మంచిని చెప్పుకుని సగర్వంగా ప్రజల్లోకి వెళుతున్నాం . నిత్యవిద్యార్థిలా జగన్ మోహన్ రెడ్డి పనిచేస్తున్నారు. ఎన్ని కష్టాలొచ్చినా పట్టుదలతో పనిచేస్తున్నారు. కుటుంబ పెద్దలా రోజుకు 16 గంటలు పనిచేస్తున్నారు. ఏపీని దేశంలోనే నెంబర్-1గా నిలపడమే మన నాయకుడి లక్ష్యం..మన లక్ష్యం. జగన్‌మోహన్ రెడ్డిని తప్పించాలని జరుగుతున్న కుట్రను భగ్నం చేయాలి. పార్టీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్లాలి. ఎన్నికల వేడి మొదలైపోయింది. జగన్‌మోహన్‌రెడ్డినే ఎందుకు గెలిపించుకోవాలో ప్రజలకు వివరించాలి. సీఎం జగన్ తలపెట్టిన యజ్ఞం కొనలాగేలా అంతా అండగా ఉండాలి. మనమేం చేశామో జనానికి చెప్పాలి' అని పేర్కొన్నారు.'2014 లో ప్రజలు పట్టం కడితే చంద్రబాబు రాష్ట్రాన్ని చీకట్లోకి నెట్టాడు. మనం ఏం చేశామో చెప్పుకోగలం . చెప్పుకోవడానికి చంద్రబాబు దగ్గర ఏమీ లేదు. ఓ నటుడిని అడ్డం పెట్టుకుని చంద్రబాబు రాజకీయం చేస్తున్నాడు. చంద్రబాబు వద్ద పవన్ తన అభిమానాన్ని తాకట్టు పెట్టాడు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని నోటికొచ్చిన బూతులు తిడుతున్నారు. మేం ఎదురుతిరిగితే మీరు తట్టుకోగలరా?, మూడు రాజధానులు ప్రకటించిన తర్వాతే అమరావతి ప్రాంతంలో మనం అన్ని ఎన్నికల్లోనూ గెలిచాం. మూడు ప్రాంతాల ప్రజలు అభివృద్ధి చెందాలి. మూడు రాజధానుల వల్లే రాష్ట్ర మంతా అభివృద్ధి చెందుతుంది

# అమరావతి రైతుల పాదయాత్ర..

## హైకోర్టు కీలక ఆదేశాలు

విజయవాడ, అక్టోబరు 21,అమరావతిలోనే ఆంధ్రప్రదేశ్ రాజధాని కొనసాగించాలంటూ అమరావతి ప్రాంత రైతులు చేపట్టిన పాదయాత్రపై కీలక ఆదేశాలు జారీ చేసింది హైకోర్టు.. అమరావతి నుంచి అరసవల్లి వరకూ చేపట్టిన మహాపాదయాత్రలో ఉద్రిక్తతలు తలెత్తుతున్న నేపథ్యంలో.. అమరావతి రైతుల పాదయాత్రపై హైకోర్టులో దాఖలైన పిటిషన్ పై విచారణ జరిగింది.. అయితే, మేం ఇచ్చిన ఆదేశాలకు లోబడే అమరావతి మహాపాదయాత్ర జరగాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది? పాదయాత్రలో 600 మంది రైతులు మాత్రమే పాల్గొనాలని స్పష్టం చేసింది హైకోర్టు.. ఎవరైనా పాదయాత్రకు సంఘీభావం తెలపాలనుకుంటే రోడ్డు పక్కనే ఉండి సంఘీభావం తెలపాలని పేర్కొంది? కోర్టు అనుమతించిన వారు తప్ప వేరేవాళ్లు పాదయాత్రలో పాల్గొనకూడదని హైకోర్టు ఆదేశించింది? ఇక, పాదయాత్రలో నాలుగు వాహనాలను మాత్రమే ఉపయోగించాలని సూచించింది.. కోర్టు ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది ఆంధ్రప్రదేశ్ హైకోర్టు. అంతే కాదు.. హైకోర్టు విధించిన నిబంధను పాటించడంలో విఫలమైతే మాత్రం అమరావతి పాదయాత్ర నిర్వాహకులపై చర్యలు తప్పవని హెచ్చరించింది హైకోర్టు.. కాగా, అమరావతినే రాజధానిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ రైతులు పాదయాత్ర కొనసాగిస్తుండగా.. ఉత్తరాంధ్రలో రైతుల పాదయాత్రపై నిరసనలు వ్యక్తం అవుతున్నాయి.. అధికార వికేంద్రీకరణే లక్ష్యమని.. మూడు రాజధానులు ఏర్పాటు చేసి తీరుతామని అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేస్తుండగా.. అమరావతి కోసం రైతుల చేస్తున్న పాదయాత్రపై ఆరోపణలు, విమర్శలు కొనసాగుతూనే ఉన్నాయి..



# ముగిసిన భారత్ జోడో యాత్ర



కర్నూలు, అక్టోబరు 21, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ఆంధ్రప్రదేశ్‌లో ముగిసింది.. తుంగభద్ర బ్రిడ్జిపై కర్ణాటకలోకి అడుగుపెట్టారు రాహుల్ గాంధీ? అయితే, ఈ సందర్భంగా ఏపీ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ.. సోషల్ మీడియాలో ఓ వీడియో షేర్ చేశారు.. భారత్ జోడో యాత్రకు విశేష స్పందన లభించినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుకున్న ఆయన.. ఇక్కడి వ్యక్తులతో నేను అనుభవించిన ప్రేమ బంధం లోతైనది మరియు దృఢమైనది అని రాసుకొచ్చారు.. అంతే కాదు.. ఈ ప్రేమకు కాంగ్రెస్ కృషితో ప్రతిఫలం దక్కుతుంది. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం అని మరోసారి హామీ ఇచ్చారు రాహుల్ గాంధీ.. ఏపీలో తన పాదయాత్రలో రాహుల్ గాంధీ కీలక ప్రకటన చేసిన విషయం తెలిసిందే.. రాష్ట్ర విభజన సమయంలో కొన్ని హామీలు ఇచ్చామని.. ఆ విభజన హామీల్లో పోలవరం ప్రాజెక్ట్ కూడా ఉందన్నారు. విభజన హామీలన్నీ కేంద్రం అమలు చేయాలని డిమాండ్ చేసిన ఆయన.. మూడు రాజధానుల ఆలోచన సరికాదన్నారు. అధికారంలోకి వస్తే ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని హామీ ఇచ్చారు.. పోలవరం ప్రాజెక్టు కూడా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.. మరోవైపు, అమరావతి రైతుల పాదయాత్రకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు రాహుల్.. కాగా, ఏపీలో 120 కిలోమీటర్ల మేర సాగింది రాహుల్ పాదయాత్ర.. ఏపీ కాంగ్రెస్ నేతలు, ప్రజలు ఆయనకు వీడ్కోలు పలికారు.. తుంగభద్ర బ్రిడ్జిపై ఆయనకు స్వాగతం పలికారు కర్ణాటక కాంగ్రెస్ నేతలు.. రెండు రోజుల పాటు రాయచూర్ జిల్లాలో ఆయన పాదయాత్ర కొనసాగనుండగా.. ఎల్లుండి ఉదయం తెలంగాణలోకి ప్రవేశించనుంది భారత్ జోడో యాత్ర.. ఇక, ఏపీలో తన భారత్ జోడో యాత్ర ముగిసిన నేపథ్యంలో.. ఏపీ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రత్యేక వీడియోను షేర్ చేశారు రాహుల్ గాంధీ.

# సంపాదకీయం

శనివారం 22-10-2022

## జమ్మూలో ఎన్నికలు...

జమ్మూకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరగనున్నాయా, 2018 నుంచి అక్కడ కొరవడిన ప్రజా ప్రాతినిధ్య పాలన పునరుద్ధరణ కానున్నదా? కేంద్ర హోం మంత్రి అమిత్ షా తాజాగా అక్కడ జరిపిన పర్యటన ఈ వైపుగా ఆశలను కలిగిస్తున్నది. ఈ నెల 5వ తేదీన అమిత్ షా రజౌరీ బహిరంగ సభలో ప్రసంగించారు. దానికి విశేషంగా ప్రజలు హాజరయ్యారని, ఆయనకు మంచి స్పందన వచ్చిందని చెప్పుకుంటున్నారు. అక్కడ గల పహాడీలకు గుజ్జర్లతో సమానంగా ఎస్‌టి హోదా కల్పిస్తామని, అందుకు పాలనాపరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయని అమిత్ షా ఆ సభలో ప్రకటించారు. అది అక్కడ గణనీయంగా వున్న పహాడీలలో ఆశలను రేకెత్తించిందని బిజెపి వర్గాలు చెప్పుకుంటున్నాయి. అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తే తమ పార్టీ విజయం సాధించడం ఖాయమనే ధీమా వారిలో కనిపిస్తున్నది. పహాడీలకు ఎస్‌టి రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తే ఆ కోటాలో తమ వాటా తగ్గిపోతుందని గుజ్జర్లు, బకెర్వాలాలు భయాందోళనలు వ్యక్తం చేశారు. అయితే అటువంటిదేమీ జరగబోదని పహాడీలను ఎస్‌టిలుగా గుర్తించినందువల్ల గుజ్జర్ల కోటాకు ఎటువంటి ముప్పు కలగబోదని అమిత్ షా వాగ్దానం చేశారు. జమ్మూకశ్మీర్‌కు చిరకాలం పాటు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించిన రాజ్యాంగం 370ని కేంద్రం 2019లో రద్దు చేసింది. అక్కడి ఆస్తులను బయటి వారు కొనుగోలు చేయడాన్ని నిషేధించిన ఆర్టికల్ 35ఎ కి కూడా చరమ గీతం పాడింది. రాష్ట్ర హోదాను ఊడబెరికి జమ్మూకశ్మీర్‌ను, లడఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతాలుగా చేసింది. దీనితో అక్కడి ప్రజలు తీవ్ర అసంతృప్తిని, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పరిస్థితిని అదుపు చేయడానికి కేంద్రం నిర్బంధ కాండకు తలపడింది. అయితే కశ్మీర్ ప్రజలను చేరువ చేసుకోడానికి ప్రయత్నం చేస్తూనే వుంది. ఒక వైపు జమ్మూకశ్మీర్‌లో ముస్లింల ఆధిపత్యాన్ని అంతం చేసే ఉద్దేశంతో నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణను చేపట్టింది. అధిక జనాభా గల కశ్మీర్‌కు అదనంగా ఒక్క అసెంబ్లీ స్థానాన్ని మాత్రమే చేర్చి, జమ్మూ ప్రాంతానికి ఆరు స్థానాలను కలిపింది. ఇంకొక వైపు వీలైన మేరకు అక్కడి ప్రజల్లో విభజన తెచ్చి కొన్ని వర్గాల వారిని ఆకట్టుకునే వ్యూహాన్ని కూడా అవలంబిస్తున్నది. పహాడీలను ఎస్‌టిలుగా గుర్తించాలని తీసుకున్న నిర్ణయం ఇందులో భాగమే. ఇది అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి ఏ మేరకు ఉపయోగపడుతుందో చూడాలి. 2020 డిసెంబర్‌లో జరిగిన జిల్లా అభివృద్ధి మండళ్ల (డిడిసిలు) ఎన్నికల్లో బిజెపి ఘోరంగా ఓడిపోయింది. ఫరూక్ అబ్దుల్లా నాయకత్వంలోని ఏడు పార్టీల గుప్కార్ కూటమి విజయాన్ని సాధించింది. 278 స్థానాల్లో గుప్కార్ కూటమి 110 గెలుచుకోగా, బిజెపి 75 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది, ఇండిపెండెంట్లు 50, కాంగ్రెస్ 26, అప్నీ పార్టీ 12 స్థానాలను గెలుచుకున్నాయి. 2018 అక్టోబర్‌లో జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో స్థానిక పార్టీలైన నేషనల్ కానరెన్స్, పిడిపి పోటీ చేయలేదు. కనుక ఆ ఫలితాలకు విలువ లేదు. జమ్మూకశ్మీర్ రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరిస్తామనే తాయిలాన్ని కేంద్రం అక్కడి ప్రజలకు చూపిస్తున్నది. స్వయం ప్రతిపత్తిని తిరిగి కల్పించాలనే డిమాండ్‌ను వదులుకోవాలని స్పష్టం చేస్తున్నది. స్వయం ప్రతిపత్తి మినహా మరి దేనికీ తాము సంతృప్తి చెందబోమని భీష్మించుకున్న స్థానిక పార్టీలు నెమ్మది నెమ్మదిగా రాష్ట్ర హోదా పునరుద్ధరణతో సరిపెట్టుకుంటాయని బిజెపి ఆశిస్తున్నది. అయితే అసెంబ్లీ ఎన్నికలకు ముందే రాష్ట్ర ప్రతిపత్తి పునరుద్ధరణ జరగాలని అక్కడి రాజకీయ శక్తులు చేస్తున్న డిమాండ్‌ను కేంద్రం అంగీకరించే సూచనలు కనిపించడం లేదు. కశ్మీర్ ప్రజల్లో మార్పు వచ్చిందని గతంలో పాకిస్థాన్ వైపు, ఉగ్రవాదుల వైపు మొగ్గిన స్థితి నుంచి ఇప్పుడు చాలా దూరం వచ్చారని, వాస్తవిక దృష్టితో ఆలోచిస్తున్నారని బిజెపి గట్టిగా అనుకున్నప్పుడు అసెంబ్లీ ఎన్నికలకు తెర లేచే అవకాశం వుంది. ఎన్నికల్లో గెలుపొందడం ద్వారా అక్కడ తాను తీసుకున్న ఆర్టికల్స్ 370, 35ఎ ల రద్దు చర్యకు ప్రజలు మద్దతు తెలిపారని ప్రపంచానికి చాటుకోవాలని బిజెపి ఆరాటపడుతున్నది. కశ్మీర్‌లో మానవ హక్కులను హరిస్తున్నదనే అపఖ్యాతిని ఆ విధంగా తొలగించుకొని అంతర్జాతీయ సమాజం మెప్పు పొందాలని కోరుకుంటున్నది. ప్రధాని మోడీ గాని, అమిత్ షా గాని అక్కడ చేస్తున్న పర్యటనల ఆంతర్యం అదే. అయితే తీవ్ర నిర్బంధ కాండ ద్వారా కశ్మీర్ ప్రజలకు కలిగించిన కష్టాలు వారు అంత తొందరగా మరిచిపోయి బిజెపి వైపు మొగ్గుతారా, నేషనల్ కాన్ఫరెన్స్, పిడిపిలకు గుడ్ బై చెబుతారా? ఇదంత సులువు కాదు. జమ్మూకశ్మీర్ నుంచి ఉగ్రవాదులను తరిమి తీరవలసిందే. అందుకు అక్కడి ప్రజల హృదయాలను గెలుచుకోవాలి. ఏమైనప్పటికీ జమ్మూకశ్మీర్ అసెంబ్లీకి స్వేచ్ఛాయుతమైన, స్వచ్ఛమైన ఎన్నికలు జరిగితే, అక్కడి ప్రజల అభీష్టం వెల్లడవుతుంది.

# సీఆర్డీఏ చట్టం సవరణకు ఆమోదం

విజయవాడ, అక్టోబరు 21, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం .. సీఆర్డీఏ, ఏపీ మెట్రోపాలిటన్ రీజియన్, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టాల సవరిస్తూ అసెంబ్లీలో బిల్లు పాస్ చేసింది. ఇప్పుడు ఆ బిల్లును ఆమోదముద్ర వేస్తున్నట్లు తెలుపుతూ గవర్నర్ పేరిట నోటిఫికేషన్ జారీ లఅయింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే ఇళ్ల పథకాలు రాజధాని ప్రాంతంలోని వారికి మాత్రమే పరిమితం కాకుండా ఇతర జిల్లాల్లోని అర్హులకు కూడా కేటాయించేలా కొద్దినెలల క్రితం రాష్ట్ర ప్రభుత్వం చట్ట సవరణ చేసింది. ఈ విషయంలో సంబంధిత పాలకవర్గంతో పాటు ప్రత్యేకాధికారి కూడా నిర్ణయం తీసుకునేలా సీఆర్డీఏ చట్టాన్ని సవరించింది దీంతో పాటు మాస్టర్‌ప్లాన్‌లో మార్పులు చేర్పులు చేసేందుకు అవకాశం కల్పిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు. అయితే ఈ చట్టం కోర్టు తీర్పునకు విరుద్ధంగా ఉందని అమరావతి రైతులు వాదిస్తున్నారు. సీఆర్డీఏ చట్టం ప్రకారం రాష్ట్ర విభజన తర్వాత రాజధాని నిర్మాణం కోసం ఎంతోమంది రైతులు ఇచ్చిన భూములకు సీఆర్‌డీఏ సంరక్షకురాలిగా ఉంది. రాజధాని రైతులతో ప్రభుత్వం ఏపీ సీఆర్‌డీఏ-2014 ఒప్పందం చేసుకుంది. దీన్నే చట్టంగా రూపొందించారు. సీఆర్‌డీఏ చట్టంలోని సెక్షన్ 41(1), 41(3), 2(22), 53(1)ల ద్వారా భూములకు రక్షణ కల్పించింది. రాజధాని ప్రాంతంలో భూమి లేని పేదలకు మాత్రమే ఇళ్లు కట్టివ్వాలని సీఆర్డీఏ చట్టంలో ఉంది. అమరావతిలో భూములను ఇష్టానుసారం పంచడానికిగానీ అమ్మడానికిగానీ వీలు ఉండదు. దీనికి భిన్నంగా ప్రస్తుత చట్ట సవరణ ఉంది. సీఆర్డీఏ చట్టంలో ఉన్న దాని ప్రకారం కేవలం రాజధాని భూసమీకరణలో భాగంగా రైతులు ఇచ్చిన భూముల్ని మాత్రమే ఇతరులకు ఇవ్వకూడదు. ఇతర ప్రభుత్వ భూముల్ని ఎవరికైనా కేటాయించవచ్చు. కానీ ప్రస్తుత చట్ట సవరణ ద్వారా రైతులు ఇచ్చిన భూముల్ని కూడా మాస్టర్ ప్లాన్‌లో కీలకమైన నిర్మాణాలకు కేటాయించిన ప్రాంతాన్ని ఇతరులకు ఇచ్చేందుకు అవకాశం కల్పించుకుంది. నిజానికి గతంలోనే ఇలాంటి ప్రయత్నాలను హైకోర్టు క1ట్టి వేసింది. సీఆర్డీఏ పరిధిలోని 500 ఎకరాలను గుంటూరు, విజయవాడలోని ఇంటి పట్టాల పథకం లబ్ధిదారులకు సెంటు స్థలం చొప్పున ఇస్తూ జీవోలను తెచ్చింది. రాజధాని భూములను దాని అవసరాల కోసం కాకుండా ఇతర అవసరాల కోసం ఇవ్వటాన్ని రైతులు తప్పుపడుతూ కోర్టును ఆశ్రయించారు. దీనిపై కోర్టు కూడా రైతులకు సానుకూలంగా స్పందించింది. ఈ జీవోలు సీఆర్డీఏ చట్టానికి, మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధమని హైకోర్టు స్పష్టం చేసింది. ఆ జీవోలను కొట్టివేసింది. సీఆర్డీఏ చట్టాన్ని కూడా గతంలో ఏపీ ప్రభుత్వం తొలగించింది. కానీ మళ్లీ పునరుద్ధరించింది. రాజధాని భూముల్లో ఇళ్ల స్థలాలపై ఇప్పటికీ విచారణ జరుగుతోంది. ఈ లోపే ప్రభుత్వం చట్టం చేసింది. గవర్నర్ ఆమోదించేశారు. మాస్టర్ ప్లాన్ మార్పులు కూడా కోర్టు తీర్పు ప్రకారం చేయకూడదంటున్నారు.

# టీడీపీ వైపు కన్నా చూపు




గుంటూరు, అక్టోబరు 21, ఏపీ బీజేపీ మాజీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ త్వరలోనే పార్టీకి షాక్ ఇవ్వబోతున్నట్టు రాజకీయ వర్గాల్లో చర్చ జోరుగా సాగుతోంది. బహిరంగంగా పార్టీ ప్రస్తుత అధ్యక్షుడు సోము వీర్రాజుపై విమర్శలు చేయడమే దీనికి కారణం అంటున్నారు రాజకీయ వేత్తలు. క్రమశిక్షణకు పెద్ద పీట వేస్తామని చెప్పే బీజేపీలో ఇలాంటి ప్రవర్తనను సహించే అవకాశాలు తక్కువే కాబట్టి, అన్నిటికీ సిద్ధపడే కన్నా లక్ష్మీ నారాయణ ఈ స్టాండ్ తీసుకున్నట్టు బీజేపీ శ్రేణులు అంటున్నాయి. ఇటీవల విజయవాడలో అనూహ్య పరిస్థితుల్లో జరిగిన చంద్రబాబు పవన్ కళ్యాణ్ ల భేటీ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించింది. అయితే, ఆ భేటీకి కాస్త ముందు పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ వైఎస్ఆర్ సీపీపై పోరాటంలో బీజేపీ నుండి సరైన మద్దతు లభించలేదని అసహనం వ్యక్తం చేశారు. దానితో కమలం పార్టీ నేతల్లో ఒక్కసారిగా కలకలం రేగింది. దీనిపై స్పందిస్తూ కన్నా లక్ష్మీ నారాయణ జనసేన తో సమన్వయం చేసుకోవడంలో రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు విఫలం అయ్యారంటూ విమర్శలు గుప్పించారు. ఈ వరుస సంఘటనల నేపథ్యంలో సోము వీర్రాజు హుటాహుటిన ఢిల్లీకి వెళ్లి అధిష్ఠానానికి సమాచారం అందించారు. దానితో కన్నాపై చర్యలు తప్పవన్న చర్చ పార్టీలో మొదలైంది. అయితే, కన్నా లక్ష్మీ నారాయణ తిరుగుబాటుపై ఆయన లెక్కలు ఆయన కున్నాయని అంటున్నారు ఆయన అభిమానులు. జనసేన-బీజేపీ పొత్తు ఏర్పడటంలో కీలక పాత్ర నాటి బీజేపీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీ నారాయణదే. 2020 జనవరి 17 న " భేషరతు" గా జనసేన పొత్తు ఇచ్చేలా ఆయన ఒప్పించారు. అయితే2, ఆ తర్వాత కొద్ది కాలానికే పార్టీ అధ్యక్ష పదవిని కోల్పోయారు. అప్పటి నుంచి అసంతృప్తితోనే ఉన్న కన్నా.. ఇప్పుడు అంది వచ్చిన అవకాశంతో పార్టీని వీడాలని నిర్ణయం తీసుకున్నట్టు విశ్లేషణలు వినవస్తున్నాయి. గుంటూరు పరిసర ప్రాంతాల్లో తిరుగులేని బలం గల నేతగా పేరున్న ఆయన ప్రస్తుత పరిణామాలు నేపథ్యంలో మరో పార్టీ వైపు చూస్తున్నారు అనే చర్చ మొదలైంది. ప్రస్తుతం జనసేన - టీడీపీల మధ్య పొత్తు పొడవడం దాదాపు ఖాయమే అని సంకేతాలు బలంగా కనిపిస్తున్న పరిస్థితుల్లో తన భవిష్యత్తు కోసం సరైన స్టెప్ తీసుకోవడానికి కన్నా లక్ష్మీ నారాయణ సిద్ధం అయిన సూచనలు కనిపిస్తున్నాయి. టీడీపీ కూడా గుంటూరు ప్రాంతంలో ఒక బలమైన లీడర్ కోసం చూస్తుంది. దీనిని ఒక మంచి అవకాశంగా కన్నా చూస్తున్నారనీ.. వీలైతే టీడీపీ నుండి గుంటూరు ఎంపీ లేదా ఎమ్మెల్యేగా పోటీ చేయాలని చూస్తున్నారని ఊహాగానాలు బలంగా వినవస్తున్నాయి. అదే గనుక జరిగితే గుంటూరు ప్రాంత రాజకీయాలు మరింత రసవత్తరంగా మారినట్టే!

# ఊరించి..ఊసూరుమనిపించిన రఘువీరా



అనంతపురం అక్టోబరు 21, సీనియర్ నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌లో చక్రం తిప్పిన రఘువీరారెడ్డి మరోసారి తన అనుచరులను ఊరించి ఉసూరుమనిపించారు. ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు భారీ కాన్వాయ్ తో మాజీ పీసీసీ రఘువీరా డి .హీరేహాల్ కు వచ్చారు. దీంతో రాజకీయ పునః ప్రవేశం చేయబోతున్నారన్న చర్చ రాజకీయ వర్గాల్లో జోరందుకుంది. కానీ పొలిటికల్ రీ ఎంట్రీకి సంబంధించిన ప్రకటన చేస్తాడని ఆయన అనుచరులలో ఉత్సాహం కనిపించింది. అయితే ఏ ప్రకటన చేయకపోవడంతో ఆయన అనుచరులు తీవ్ర నిరాశ నిస్పృహ లకు గురైనట్లు తెలుస్తోంది. ఏపీలో అధికారంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లి రఘువీరా ఇమడ లేరని వినిస్తోంది. అదే ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీలోకి వెళ్లలేకపోతున్నారు. సొంత పార్టీ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగితే అవుడేటెడ్ నాయకుడిగా మిగిలిపోతానేమోనని ఎప్పటికప్పుడు తన రాజకీయ ప్రకటనను రఘువీరా రెడ్డి దాటవేస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. భారత్ జోడో యాత్రలో భాగంగా అనంతపురం జిల్లాకు వచ్చిన రాహుల్ గాంధీని కలవడానికి భారీ కాన్వాయ్ తోనే రఘువీరా వచ్చారు. ఈ సందర్భంగా రాజకీయ పునః ప్రవేశం చేస్తున్నట్లు ప్రకటిస్తారని అనుచరులతో పాటు ప్రముఖ రాజకీయ నాయకులందరూ భావించారు. కీలక సమయంలోనూ రఘువీరా మౌనమే మార్గం!ఏ ప్రకటన చేయకుండా మౌనం వహించడంతో కార్యకర్తలలో నిరాశ నెలకొంది. అప్పటికే రఘువీరా నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసిన ఆయన అనుచరులు ఏ ప్రకటన వెలబడకపోయేసరికి మధ్యలోనే అక్కడి నుంచి నిష్క్రమించారు. ఏ నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేయడం కూడా ఓ చర్య అన్న పంథాను కాంగ్రెస్ అగ్ర నాయకులు ఫాలో అవుతుంటారు. అదే తరహాలో రఘువీరా కూడా అనుసరిస్తున్నట్లు తెలుస్తోంది. తన రాజకీయ భవిష్యత్తును కాలానికే వదిలేసారా..? అన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర విభజన అనంతరం కాంగ్రెస్ పార్టీకి ఆంధ్రప్రదేశ్లో భవిష్యత్తు అంధకారమయం అయింది. తిరిగి కాంగ్రెస్ పునరుజ్జీవం పోసుకోవాలంటే ఏవో అద్భుతాలు జరిగితే తప్ప సాధ్యం కానీ అంశం. ఈ పరిస్థితుల్లో రఘువీరా మరోసారి కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకొస్తారా లేక, రాజకీయాలకే దూరం కానున్నారా అన్న చర్చ ఇప్పుడు జోరు అందుకుంది.. రఘువీరారెడ్డి చెప్పినట్లుగానే ఆ యాత్రలో నీలకంఠాపురం దేవస్థానం తరపున పాల్గొన్నారు. రాహుల్ గాంధీకి స్వామివారి తీర్థప్రసాదాలను రఘువీరారెడ్డి అందజేశారు. నీలకంఠాపురంలో ఆలయ నిర్మాణ పనులు చాలా ఉన్నాయని, అవి పూర్తయ్యాక రాజకీయాలపై ఆలోచిస్తానంటూ అభిమానుల సహనానికి పరీక్ష పెడుతున్నారు.

# పవన్ కు పెరిగిన గ్రాఫ్



విజయవాడ, అక్టోబరు 21, రాజకీయాల్లో ఎవరిని తక్కువ అంచనా వేయకూడదు. ఎవరిని హేళన చేయకూడదు. అలా చేయడం వల్ల..చేసినవారే తక్కువ అవుతారు. అధికారంలో ఉన్నాం కదా అని..ఏది పడితే అది మాట్లాడటం..తాము చెప్పిందే ప్రజలు నమ్ముతారనే భావనలో ఉండటం అనేది కరెక్ట్ కానే కాదు. ఏపీలో అధికార వైసీపీ అలాగే ముందుకెళుతుంది. ప్రతిపక్ష నాయకులని హేళన చేసి మాట్లాడటం, వారి ఓటమి సెటైర్లు వేయడం, ఇంకా ప్రజల మద్ధతు తమకే ఉందని ఇష్టారీతిన వ్యవహరించడం, మాట్లాడటం చేస్తున్నారు. ఇలా చేయడం వల్ల వైసీపీకే రిస్క్ పెరుగుతుంది తప్ప..ఉపయోగం లేదనే చెప్పాలి. పైగా ప్రతిపక్షాలని పైకి లేపినట్లు అవుతుంది. ఇక్కడ చంద్రబాబుని వైసీపీ టార్గెట్ చేసే విషయం పక్కన పెడితే..పవన్‌ని వైసీపీ ఏ విధంగా టార్గెట్ చేస్తూ వచ్చిందో చెప్పాల్సిన పని లేదు. ఆయన ఓటమిపై సెటైర్లు వేస్తూ వచ్చారు. ఆయనకు ప్రజా మద్ధతు లేదనే విధంగా మాట్లాడారు. పవన్‌ని అనేక రకాలుగా కించపర్చడం, ఆయన వ్యక్తిగత జీవితంపై కూడా కామెంట్లు చేయడం చేశారు. ఇలా చేయడం వల్ల పవన్‌కు పోయిందేమీ లేదు..వైసీపీకే నెగిటివ్ అవ్వడం తప్ప. ఇక తాజాగా విశాఖ గర్జన వేదికగా కూడా చంద్రబాబుతో పాటు పవన్‌ని కూడా వైసీపీ టార్గెట్ చేసింది. మంత్రి రోజా అయితే..ఓ అడుగు ముందుకేసి..పవన్ పెళ్లి చేసుకోవడానికి విశాఖ అమ్మాయి కావాలి అని, పోటీ చేయడానికి గాజువాక కావాలి..కానీ విశాఖ రాజధాని వద్దు అంటున్నారని ఫైర్ అయ్యారు. రాజకీయ పరంగా విమర్శలు చేస్తే పర్లేదు..కానీ వ్యక్తిగత విమర్శలు చేయడం వైసీపీ నేతలకు పరిపాటి అయింది. పవన్‌ని ఇలా టార్గెట్ చేసిన నేపథ్యంలో విశాఖ ఎయిర్‌పోర్టుకు జనసేన శ్రేణులు భారీగా వచ్చారు. వాస్తవానికి వైసీపీ విశాఖ గర్జనకు జనం ఎలా వచ్చారో తెలిసిందే. కానీ అనూహ్యంగా పవన్ ర్యాలీకి స్వచ్ఛందంగా పార్టీ అభిమానులు, శ్రేణులు తరలివచ్చారు. ఇదే క్రమంలో మంత్రుల కార్లపై దాడులు జరిగాయి. ఏదేమైనా గాని ఈ ర్యాలీతో పవన్ గ్రాఫ్ అమాంతం పెరిగిందనే చెప్పొచ్చు. వైసీపీ నేతలే దగ్గరుండి పవన్ గ్రాఫ్ పెంచుతున్నారు.

## ఎన్టీఆర్ పేరుతో కొడాలి మైండ్ గేమ్

విజయవాడ, అక్టోబరు 21, ఏపీ రాజకీయాల్లో ఎన్టీఆర్ పేరు చుట్టూ ఎప్పుడు రాజకీయం నడుస్తూనే ఉంటుంది. అటు మన మధ్య లేని సీనియర్ ఎన్టీఆర్ పేరు అయినా, ఇటు సినిమాల్లో టాప్ హీరోగా ఉంటూ, రాజకీయాలకు దూరంగా ఉన్న జూనియర్ ఎన్టీఆర్ పేరు అయినా సరే రాజకీయాల్లో వినబడుతూనే ఉంటాయి. అయితే వీరి పేర్లు ద్వారా టీడీపీకి డ్యామేజ్ చేయాలని వైసీపీ ఎప్పుడు ప్రయత్నిస్తూనే ఉంటుంది. సీనియర్‌కు చంద్రబాబు వెన్నుపోటు పొడిచారని, ఆయన చావుకు కారణం బాబు అని..పాత పాటనే వైసీపీ నేతలు మళ్ళీ పాడుతుంటారు. అలాగే జూనియర్‌ని బాబు వాడుకుని వదిలేశారని, లోకేష్ కోసం జూనియర్‌ని తొక్కేయడానికి చూస్తున్నారని ఆరోపణలు చేస్తూ ఉంటారు. అంటే ఇక్కడ సీనియర్ అయినా, జూనియర్ అయినా వారి అభిమానుల ఓట్లు టీడీపీకి పడకుండా వైసీపీకి పడేలా చేయడమే వైసీపీ నేతల టార్గెట్‌గా ఉంది. అలాగే టీడీపీ పగ్గాలు జూనియర్ ఎన్టీఆర్‌కు ఇవ్వాలని చెప్పి వైసీపీ నేతలు డిమాండ్ చేస్తూ ఉంటారు. వైసీపీ రాజకీయం జరుగుతూ ఉంటుంది..ఇక వైసీపీ విమర్శలకు టీడీపీ నేతలు కూడా కౌంటర్లు ఇస్తుంటారు. కాకపోతే ఒకోసారి జూనియర్ విషయంలో ఇబ్బందులు వస్తాయి. ఏదైనా రాజకీయ సమస్యలు వచ్చినప్పుడు ఎన్టీఆర్..న్యూట్రల్‌గా స్పందించినప్పుడు టీడీపీ శ్రేణులు మండిపడుతూ ఉంటాయి. ఇదే అదునుగా టీడీపీలో చిచ్చు పెట్టాలని వైసీపే చూస్తూ ఉంటుంది. అయితే సీనియర్ ఎన్టీఆర్, జూనియర్ ఎన్టీఆర్ పేర్లు ఎక్కువ తీసేది కొడాలి నానినే. వారి ద్వారా కొడాలి, బాబుని టార్గెట్ చేస్తారు. బాలయ్య అన్‌స్టాపబుల్ షోలో చంద్ర బాబు చేసిన కామెంట్లకు కొడాలి కౌంటర్ ఇచ్చేశారు. మళ్ళీ అదే వెన్నుపోటు రాగం పాడారు, ఇక జూనియర్‌ని తొక్కేస్తున్నారని మాట్లాడారు. ఇక నానికి టీడీపీ నుంచి గట్టి కౌంటర్లు వచ్చాయి. ఎన్టీఆర్ పేరుతో కొడాలి మైండ్ గేమ్ ఆడుతున్నారని, అసలు సీనియర్, జూనియర్ ఎన్టీఆర్ పేర్లు వాడుకుంటుంది కొడాలి నాని అని, జూనియర్‌ని వాడుకుని వదిలేశారని బుద్దా వెంకన్న ఫైర్ అయ్యారు. ఎన్టీఆర్ పేరుతో మైండ్ గేమ్ ఆడితే గట్టిగా బుద్ధి చెబుతామని అన్నారు. 1999 ఎన్నికల్లో అన్న టీడీపీ పెట్టి హరికృష్ణ..గుడివాడలో పోటీ చేస్తే..తన అనుచరుల ద్వారా హరికృష్ణ ఓడిపోయేలా పనిచేసింది కొడాలి నాని అని, రావి వెంకటేశ్వరావు ఆరోపిం చారు. హరికృష్ణకు కొడాలి వెన్నుపోటు పొడిచారని రివర్స్ కౌంటర్ ఇచ్చారు. అయితే ఇప్పటివరకు పాత విషయాలు తీసి బాబుని ఇరుకున పెడుతున్న కొడాలికి టీడీపీ నేతలు కూడా పాత విషయాలు తీసి చెక్ పెట్టడానికి చూస్తున్నారు

# అమరావతితో బీజేపీ అడుగులు




విజయవాడ, అక్టోబరు 21,(న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్‌లో ఎలా బలపడాలనే అంశంపై భారతీయ జనతా పార్టీ విస్తృత కసరత్తు చేస్తోంది. ఇటీవల జరిగిన ప్రజాపోరు కార్యక్రమం విజయవంతం కావడం, ప్రజా స్పందన, గుర్తించిన సమస్యలు - వాటి పరిష్కారాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను చర్చించేందుకు రెండు రోజుల పాటు బీజేపీ రాష్ట్ర పదాధికారుల సమావేశాలు విజయవాడలో జరుగుతున్నాయి. సోము వీర్రాజు ఆధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశాలకు ముఖ్యఅతిథులుగా భాజపా జాతీయ నాయకులు, రాష్ట్ర ఇన్‌ఛార్జి, కేంద్రమంత్రి మురళీధరన్, సహ ఇన్‌ఛార్జి సునీల్ దేవధర్, జాతీయప్రధానకార్యదర్శిశ్రీమతి పురందరేశ్వరీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్, జాతీయ కార్యవర్గ సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కార్యదర్శులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, జాతీయ స్థాయి నాయకులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు మాజీ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేకవిధానాలపై ఉద్యమాలు, పోరాటాల రూపకల్పన, పార్టీ బలోపేతం లక్ష్యంగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. సమావేశాల రెండో రోజు ఆదివారం జ భాజపా జిల్లా అధ్యక్షులు, జిల్లా ఇన్‌ఛార్జులు, ప్రజాపోరు వీధి సమావేశాల అసెంబ్లీ కన్వీనర్లు, కో కన్వీనర్లతో విస్తృత స్థాయి సమావేశం జరుగుతుంది . 2024 ఎన్నికలే లక్ష్యంగా వైకాపా ప్రభుత్వ పాలనా వైఫల్యాలు, ప్రజా సమస్యలపై రాబోయే రోజుల్లో చేపట్టనున్న ప్రజా ఉద్యమాలపై సమావేశం కీలక నిర్ణయం తీసుకుంటుందని బీజేపీ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి చెబుతున్నారు. కోట్లాది మంది పేదల కోసం మోడీ అనేక పథకాలు అమలు చేశారని ఏపీ బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజు అంటున్నారు. ఒక్క ఏపీలోనే రెండు కోట్ల మందికి ఎల్ఈడీ బల్బులు ఇచ్చారన్నారు. వైసీపీ, టీడీపీ తీరుపై మండిపడ్డ సోము వీర్రాజు మండిపడ్డారు. ఏపీని రాజకీయాల కోసం రావణ కాష్టంగా మారుస్తున్నారని ఫైర్ అయ్యారు. టీడీపీ, వైసీపీ విధానాల వల్లే ఇప్పుడు ఏపీలో ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. అభివృద్ధి చేయలేని పార్టీ లు, అవినీతి పార్టీలు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్నాయని విమర్శించారు సోము వీర్రాజు. సీపీఐపైనా సోము వీర్రాజు విమర్శలు గుప్పించారు. దేశంలో ఎక్కడా ఒక్క స్థానం లేని పరిస్థితి కి ఎందుకు వచ్చిందని అంతర్మథనం చేసుకోవాలన్నారు. జాతీయ సమావేశాల్లో వారు చర్చించుకోవాలన్నారు. సిద్ధాంతపరమైన రాజకీయ పార్టీగా బీజేపీ అభివృద్ధి చెందుతుందన్నారు. పేదల పార్టీ అని చెప్పుకునే సీపీఐ నాయకులు బీసీకి ఎందుకు పార్టీ పగ్గాలు అప్పగించ లేదని ప్రశ్నించారు. మూడు రాజధానుల పేరుతో విశాఖను దోచుకోవడానికే వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారని రాష్ట్ర ఇన్‌ఛార్జి, కేంద్రమంత్రి మురళీధరన్ స్పష్టం చేశారు. అమరావతికే బీజేపీ మద్దతు ఇస్తోందన్నారు. మూడు రాజధానులకు వ్యతిరేకమన్నారు. వైఎస్ఆర్‌సీపీ నేతలు దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని.. అవినీతి చేస్తున్నారని విరుచుకుపడ్డారు.

# వైసీపీలో పొత్తుల గుబులు

విజయవాడ, అక్టోబరు 21,నిన్నటి వరకూ పార్టీ టికెట్ మాకే అన్న ధీమాతో ఉన్న వైసీపీ మంత్రులూ, ఎమ్మెల్యేలూ ఇప్పుడు ఆ ధీమాను కోల్పోయారని ఆ పార్టీ వర్గాలే చెబుతున్నాయి. సాధారణంగా ఎన్నికల ముందు అధికార పార్టీ సిట్టింగులు మరో సారి టికెట్ మాదే అన్న ధీమాతో ఉంటారు. అయితే విచిత్రంగా వైసీపీలో మాత్రం సిట్టింగులలో ఆ ధీమా కనపడటంలేదు. ఈ మూడున్నరేళ్ల కాలంలో ప్రభుత్వం పాలనా వైఫల్యాలతో ప్రజాగ్రహాన్ని మూటగట్టుకుంది. ప్రభుత్వ వైఫల్యాలకు పూర్తి బాధ్యత వహించాల్సిన సీఎం జగన్ మాత్రం ప్రభుత్వ గ్రాఫ్ పడిపోవడానికి ఎమ్మెల్యేల పనితీరే కారణమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాను క్రమం తప్పకుండా బటన్లు నొక్కుతూ లక్షలకు లక్షల సొమ్ము లబ్ధిదారుల ఖాతాలోకి బదలీ చేస్తుంటే.. తనపై ఆగ్రహం ఎందుకు ఉంటుందని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వంపై ప్రజలకు ఆగ్రహం అంటూ ఏమైనా ఉంటే అది ఎమ్మెల్యేల పని తీరు వల్లేనని ఆయన వర్క్ షాపుల్లోనూ, సమావేశాల్లోనూ కుండబద్దలు కొట్టినట్లు చెబుతున్నారు.ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్న ఎమ్మెల్యేలకూ, మంత్రులకూ వచ్చే ఎన్నికల్లో పార్టీ టికెట్ ఇచ్చేది లేదని ఖరాఖండీగా చెప్పేస్తున్నారు. ఎమ్మెల్యేలైనా, మంత్రలైనా ప్రజాక్షేత్రంలో అభిమానాన్ని చూరగొంటేనే పార్టీ టికెట్ అని ఖరాఖండీగా చెప్పేస్తున్నారు. అందుకే ఎక్కడా లేని విధంగా అధికారంలో ఉండి కూడా వైసీపీ నాయకులలో ఓటమి భయం కనిపిస్తోంది. జగన్ తీరుతో ఇప్పటికే భవిష్యత్ ఏమిటా అన్న ఆందోళనలో ఉన్న వైసీపీ నేతలకు తాజాగా తెలుగుదేశం, జనసేన పొత్తుపై వస్తున్న వార్తలు మరింత ఆందోళనలోకి నెట్టాయి.తెలుగుదేశం, జనసేన పార్టీలే వేర్వేరుగా పోటీ చేస్తేనే విజయావకాశాలు అంతంత మాత్రంగా ఉంటాయని సర్వేల నివేదికలు వెల్లడిస్తుంటే.. ఇప్పుడా రెండు పార్టీలూ కలిసి ఎన్నికల బరిలోకి దిగితే ఇక ఆశలు వదిలేసుకోవలసిందే అని పార్టీ శ్రేణులే చెబుతున్న పరిస్థితి. తెలుగుదేశం, జనసేన పొత్తు వార్తల నేపథ్యంలో జగన్ పార్టీ టికెట్ల కేటాయింపు విషయంలో సరికొత్త ఫార్ములాతో ముందుకు సాగాలని నిర్ణయించుకున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.జనసేన, తెలుగుదేశం పార్టీలు కలిసి బరిలోకి దిగితే.. ఒక లెక్క.. వేర్వేరుగా పోటీకి దిగితే మరో లెక్క అని ఆయన చెబుతున్నారని అంటున్నారు. ఆ ఇరు పార్టీలూ కలిసి ముందుకు సాగితే.. ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాలలో పార్టీ టికెట్లు అత్యధిక శాతం బీసీలకే



కేటాయించేందుకు నిర్ణయించుకున్న జగన్ అక్కడ వైసీపీ సిట్టింగులకు ప్రజాబాహుల్యంలో ఆదరణ ఉన్నా కూడా వారిని మార్చి బీసీలనే పోటీకి నిలబెట్టాలని నిర్ణయం తీసుకున్నారంటున్నారు. అందుకే ఇప్పటికే తయారైన అభ్యర్థుల జాబితాకు తోడుగా రెండో జాబితా కూడా తయారౌతోందని చెబుతున్నారు. ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాలలోప్రధానంగాకాపు సామాజిక బలమైన నాయకులు ఉన్న స్థానాలలో కూడా అధికారంలో ఉండి కూడా వైసీపీ మంత్రులూ, నాయకులకూ నేల కింద భూమి కదిలిపోతున్నట్లుగా అనిపిస్తోంది. వచ్చే ఎన్నికలకు సంబంధించి వారిలో ఎక్కడ లేనీ టెన్షన్ కనిపిస్తోంది. సాధారణంగా ఎన్నిక లొస్తున్నాయంటే విపక్ష నేతలలో టెన్షన్ ఉంటుంది. కానీ ఏపీలో మాత్రం విచిత్రంగా ఆ టెన్షన్ అధికార పార్టీ నాయకులలో కనిపిస్తోంది.పార్టీ టికెట్ వస్తుందా? వచ్చినా గెలుస్తామా? అన్న బెంగా, భయం వారి ప్రతి మాటలోనూ, ప్రతి చేష్టలోనూ కనిపిస్తోంది. ఈ టెన్షన్, ఆ భయం కారణందగానే ఇటీవల వారసుల టికెట్ల విషయమై మాట్లాడుతూ బొత్స సత్యనారాయణ మాకే దిక్కులేదు ఇక వారసుల్ని గెలిపించుకోగలమా అని వ్యాఖ్యానించారు. అసలు ఎమ్మెల్యేలూ, మంత్రులకు ఈ మూడున్నరేళ్లలో నియోజకవర్గ ప్రజలలో సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. నియోజకవర్గ ఎమ్మెల్యేగా నియోజకవర్గానికి ఒక్క పని కూడా చేసిపెట్టలేని ఆశక్తత, ఒక్క పింఛన్, ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేని నిస్సహాయత, కనీసం నియోజకవర్గంలోని రోడ్లకు గుంతలు కూడా పూడ్చించలేకపోయిన అసమర్థత వారిని నియోజవకర్గానికి దూరం చేశాయనే చెప్పాలి. అందుకే ఇప్పుడు గడపగడపకూ అంటు జనం వద్దకు వెళుతుంటే వారు నిర్మొహమాటంగా మొహం మీదనే తలుపులు వేసే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. జనాగ్రహ సెగలను తట్టుకోలేక గడపగడపకూను మమ అనిపిస్తే సీఎం కన్నెర్ర చేస్తున్నారు. ఈ పరిస్థితిల్లో వైసీపీ నాయకులూ, మంత్రులూ నానా అగచాట్లూ పడుతున్నారు. ఉన్న ఇబ్బందులు చాలవన్నట్లు తాజాగా రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితులు వారి ఇబ్బందులను రెట్టింపు చేశాయి. ప్రజాసమస్యలపై కలిసి పోరాడుతాం అంటూ తెలుగుదేశం, జనసేన పార్టీల అధినేతలు సంయుక్తంగా విలేకరుల సమావేశంలో చేసిన ప్రకటనతో పార్టీ టికెట్ దక్కినా గెలవడం సాధ్యం కాదన్న నిర్వేదం వారిలో కనబడుతోంది. ఆ విషయాన్ని వైసీపీ శ్రేణులే అంటున్నాయి. ఇప్పటికే ప్రజాగ్రహ జ్వాలలలో ప్రభుత్వ ప్రతిష్ట, పార్టీ ప్రతిష్ట మసకబారిందన్న అంచనాల నేపథ్యంలో తెలుగుదేశం, జనసేనల కలయిక పార్టీ పరిస్థితిని మరింత దయనీయ స్థితికి చేర్చిందని వైసీపీ శ్రేణుల్లో జోరుగా చర్చ నడుస్తోంది.ఇప్పటి దాకా 175 కి 175 సీట్లు మనకే వస్తాయని ధీమా వ్యక్తం చేస్తూ వచ్చిన వైసీపీ అధినాయకత్వం ఇప్పుడు తెలుగుదేవం, జనసేన జుగల్ బందీ వార్తలతో బెంబేలెత్తుతోంది. ఇరు పార్టీలూ పొత్త కుదుర్చుకుని ముందుకు సాగితే.. వైసీపీకి కష్టమే అన్న భావన పరిశీలకులలోనే కాదు.. పార్టీలో కూడా గట్టిగా వ్యక్తమౌతోంది. దీంతో ఇప్పటి వరకూ ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాలలో కాపుల ఓట్లపై ఆశలు పెట్టుకుని పార్టీ టికెట్ల విషయంలో కూడా కాపు సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలని యోచిస్తూ వచ్చిన వైసీపీ అధినేత ఇప్పుడు వ్యూహం మార్చుకున్నట్లు చెబుతున్నారు. ఇక ఆయన ఇప్పుడు బీసీలకు అత్యధిక టికెట్లు ఇవ్వడం ద్వారా తెలుగుదేశం, జనసేనల కలయిన ద్వారా పార్టీకి జరిగే నష్టాన్ని పూడ్చుకోవాలని భావిస్తున్నట్లు వైసీపీలోని కీలక నేతలే ప్రైవేటు సంభాషణల్లో చెబుతున్నారు.ఇదే ఇప్పటి వరకూ తమకు డోకా లేదని భావిస్తూ వస్తున్న సిట్టింగ్ లకు గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. టికెట్లకు అభ్యర్థుల ఎంపిక విషయంలో ఇప్పటి వరకూ ఒక లెక్క.. ఇక ముందు మరో లెక్క అని జగన్ భావిస్తున్నారని చెబుతున్నారు. అందుకే వచ్చే ఎన్నికలలో టికెట్లు ఎవరెవరికి ఇవ్వాలన్న విషయంపై ఇప్పటి నుంచే కసరత్తు మొదలు పెట్టిన జగన్ రెండు జాబితాలను సిద్ధం చేస్తున్నారని అంటున్నారు. జనసేన, తెలుగుదేశం కలిసి పోటీ చేస్తే ఓ జాబితా, వేర్వేరుగా పోటీలో దిగితే మరో జాబితా అని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి.

## స్పీకర్ తమ్మినేని సీతారాం కు సొంత పార్టీ సర్పంచ్ లే అసమ్మతి సెగ

### చెక్ పవర్ను ఎందుకు రద్దు చేశారు?

### స్పీకర్ తమ్మినేని సీతారాం ను నిలదీసిన సర్పంచులు

శ్రీకాకుళం ఏ కారణంతో తమ చెక్పవర్ను రద్దు చేశారో చెప్పాలని జి.కె వలస (గరిమెళ్ల కొత్తవలస) సర్పంచ్ పంగ సుగుణ శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాంను ప్రశ్నించారు. మండలంలోని చీమలవలస, సిరిసింపేట, నిమ్మతొర్లాడ, జి.కె వలసలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్పీకర్ సీతారాం శంకుస్థాపన చేసేందుకు వెళ్లిన సందర్భంలో జి.కె వలసలో సర్పంచ్ సీతారాంను చెక్పవర్పై ప్రశ్నించగా, ఏమైనా ఉంటే తమ ఇంటి వద్దకు వచ్చి మాట్లాడాలని స్పీకర్ బదులిచ్చారు. వైసిపిలో గ్రూపులను ప్రోత్సహించి పార్టీని నాశనం చేస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో తమ సత్తా ఏంటో చూపిస్తామని సర్పంచ్ భర్త సతీష్, వారి అనుచరులు స్పీకర్పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సన్నివేశాలను చిత్రీకరిస్తున్న మీడియాను స్పీకర్ గన్మెన్లు నిరోధించారు. దీంతో స్పీకర్ అక్కడ్నుంచి వెనుదిరిగారు. రెండేళ్లుగా తనకు వృద్ధాప్య పింఛను, తన భార్యకు చేయూత అందడం లేదని చీమలవలసకు చెందిన వడిశ నరసింంగరావు స్పీకర్ దృష్టికి తీసుకొచ్చారు. తమ గ్రామానికి వచ్చిన ప్రతిసారీ ఈ సమస్యను చెప్తున్నా, ఇంతవరకు పరిష్కారం కాలేదని వాపోయాడు. అదే గ్రామానికి చెందిన తమ్మినేని లక్ష్మి తనకూ చేయూత పథకం అందడం లేదని తెలిపారు. స్పీకర్ వెంటనే సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ కూన సత్యనారాయణను పిలిచి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. చీమలవలసలో మురుగునీరు పోయేందుకు కాలువలు నిర్మించడానికి నిధులను మంజూరు చేయాలని సర్పంచ్ సనపల చెల్లంనాయుడు, గ్రామస్తులు స్పీకర్కు వినతిపత్రం అందించారు.

## జూడాల సమ్మె సైరన్

విజయవాడ, అక్టోబరు 21ఆంధ్రప్రదేశ్ లో త్వరలో వైద్య విభాగం సమ్మె సైరన్ మోగనుంది. ప్రభుత్వానికి జూనియర్ డాక్టర్స్ సమ్మె నోటీసులను ఇచ్చారు. తమ స్టైఫండ్ 42 శాతం పెంచాలని గత కొంతకాలంగా ప్రభుత్వాన్ని జూనియర్ డాక్టర్లు కోరుతున్నారు. అయితే తాము కోరిన కోర్కె పట్ల ప్రభుత్వం స్పందించకపోవడంతో.. జూనియర్ డాక్టర్లు సమ్మెకు దిగనున్నారు. దీనికి సంబంధించి ఏపీ ప్రభుత్వానికి సమ్మె నోటీసు అందించారు. నిరసనలో భాగంగా తొలిరోజు ముఖ్యమంత్రి జగన్కు పూలతో కూడిన లేఖలు రాశారు.ఈ నెల 26 నుంచి ఓపీ సేవలను నిలిపివేయనున్నామని జూనియర్ వైద్యులు ప్రకటించారు. అప్పటికీ తమ న్యాయమైన కోర్కెను తీర్చడానికి ప్రభుత్వం ముందుకు రానట్లు అయితే సమ్మెకు దిగాలని నిర్ణయించారు. ఈ నెల 25 వరకు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టనున్నారు. 26న ఓపీ సేవలు బహిష్కరించనున్నట్లు తెలిపారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే 27 నుంచి వార్డులు, నాన్ ఎమర్జెన్సీ సేవలు బహిష్కరిస్తామని ప్రకటించారు. ఈ నెల 27 నుంచి అత్యవసర మినహా మిగిలిన సేవలను కొనసాగించమని వారు పేర్కొన్నారు. 11 ప్రభుత్వ వైద్య కళాశాలల జూడాలు ఈ సమ్మెలో పాల్గొననున్నారు.ఇతర రాష్ట్రాల్లో హౌస్ సర్జన్లకు రూ.30,000, బ్రాడ్ స్పెషాలిటీ.. పీజీలకు రూ.65 వేలు స్టైఫండ్ ఇస్తున్నారని, సూపర్ స్పెషాలిటీ పీజీలకు రూ.80,000 వేతనం ఇస్తున్నారని తమకు మాత్రం హౌస్ సర్జన్లకు రూ.19,589, బ్రాడ్ స్పెషాలిటీ పీజీలకు రూ.44,075 వేలు, సూపర్ స్పెషాలిటీ పీజీలకు రూ.53,869 వేతనం మాత్రమే ఇస్తున్నారని జూనియర్ వైద్యులు పేర్కొన్నారు.ఇదే విషయంపై ఇన్చార్జి డీఎంఈ డాక్టర్ వినోద్కుమార్ స్పందిస్తూ.. రాష్ట్రంలో జూనియర్ వైద్యులు సమ్మె నోటీసులు ఇవ్వడం నిజమేనని చెప్పారు. అంతేకాదు.. ఇప్పటికే ఇదే విషయంపై ప్రభుతం, ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకున్నదని పేర్కొన్నారు. త్వరలో జూనియర్స్ డాక్టర్లకు స్టైఫండ్ పెంచనున్నామని తెలిపారు.

## కోడి కత్తి కేసులో కీలక మలుపు

విజయవాడ, అక్టోబరు 21 మరోసారి కోడి కత్తి శ్రీను కేసు తెరపైకి వచ్చింది. తమ కొడుకు శ్రీనుకు బెయిల్ ఇవ్వకపోతే ఆమరణ నిరాహారదీక్ష చేస్తామని శ్రీను తల్లి తండ్రులు హెచ్చరించారు. కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం ఠాణేలంక కు చెందిన జనిపల్లి శ్రీనివాస్ అలియాస్ కోడి కత్తి శ్రీను విశాఖ ఎయిర్ పోర్ట్ లో2018 అక్టోబర్ 25 న వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై కోడి కత్తి తో దాడి చేశాడు. ఈ కేసులో రిమాండ్ ఖైదీ గా ఉన్న జనిపల్లి శ్రీనివాస్ అలియాస్ కోడి కత్తి శ్రీనును విడుదల చేయాలని తల్లిదండ్రులు సావిత్రి, తాతారావు డిమాండ్ చేశారు. ఎన్.ఐ.ఎ పోలీసులు తన కుమారుడు పై 307 సెక్షన్ పెట్టి బెయిల్ రాకుండా చేస్తున్నారనీ కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. అంతేకాదు ఇటీవల విశాఖపట్నం ఎయిర్ పోర్ట్ లో దాడికి సంబంధించి అరెస్ట్ చేసిన వారిలో చాలా మంది కి బెయిల్ వచ్చింది. మరి తమ కొడుకు శ్రీనుకి ఎందుకు బెయిల్ ఇవ్వరని ప్రశ్నిస్తున్నారు. అయితే శ్రీనుకు 2019 మే 25న కోర్టు బెయిల్ ఇచ్చింది. రెండు నెలల 15 రోజుల తరువాత 2019 ఆగస్టు 13 న బెయిల్ రద్దు చేసి మళ్లీ రిమాండ్ లో ఉంచారు.

## శ్రీవారికి 10 ఎలక్ట్రిక్ బస్సులు విరాళం..

తిరుమల, అక్టోబరు 21,తిరుమలలో పర్యావరణ పరిరక్షణకు టీటీడీ విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది. ఓ వైపు తిరుమలలో తిరిగే ట్యాక్సీలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు టీటీడీ ప్రణాళికను సిద్ధం చేసుకుంది. మరోవైపు టీటీడీకి 10 ఎలక్ట్రిక్ బస్సులు విరాళంగా ఇచ్చింది మేఘా ఇంజినీరింగ్ఇన్ఫ్రాస్ట్రక్చర్ సంస్థ. వాస్తవానికి భక్తుల సౌకర్యార్థం తిరుమలలో 12 ఉచిత బస్సులను నడుపుతున్నారు. అయితే వీటి స్థానంలో తిరుమలలో పర్యావరణ పరిరక్షణకు డీజిల్ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు తీసుకురావాలని నిర్ణయించామని టీటీడీ చైర్మన్ వై.వీ.సుబ్బారెడ్డి చెప్పారు. ఈ నేపథ్యంలో తాను శ్రీవారికి ఎలక్ట్రిక్ బస్సులను విరాళంగా ఇవ్వాలని ఒలెక్ట్రా గ్రీన్ టెక్ కంపెనీ సీఎండీ ప్రదీప్ ను ఇవ్వాలని గతంలో తాను కోరినట్లు చెప్పారు. దీంతో మేఘా సంస్థ వారు భక్తుల కోసం 10 బస్సులను విరాళంగా ఇచ్చేందుకు ముందుకొచ్చారు. తాజాగా రూ.15 కోట్లు విలువైన బస్సులను మేఘా సంస్థ టీటీడీకి విరాళంగా ఇస్తోందన్నారు. భక్తుల కోసం విరాళం ఇచ్చేందుకు ముందుకొచ్చిన మేఘా కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు చెప్పారు సుబ్బారెడ్డి. అంతేకాదు తాము మేఘా సంస్థ వ్యాపారం మరింత వృద్ధి చెందాలని శ్రీవారిని ప్రార్థించామని టీటీడీ చైర్మన్ వై.వీ.సుబ్బారెడ్డి పేర్కొన్నారు.ఇదే విషయంపై ఒలెక్ట్రా సంస్థ సీఎండీ ప్రదీప్ స్పందిస్తూ.. తమకు టీటీడీకి విరాళమిచ్చే అవకాశమిచ్చిన టీటీడీ చైర్మన్ వై.వీ.సుబ్బారెడ్డికి ధన్యవాదాలు చెప్పారు. చైర్మన్ కు ఆలోచన వచ్చి తమను సంప్రదించకుండా ఉండకపోతే.. భక్తులకు సేవ చేసే అవకాశం కోల్పోయేవాళ్లమని చెప్పారు. అంతేకాదు మా గ్రూప్ చైర్మన్ మేఘా కృష్ణారెడ్డి శ్రీవారికి పరమ భక్తుడు.. ఆయన అంగీకారంతో బస్సులను విరాళంగా ఇస్తున్నామని సీఎండీ ప్రదీప్ చెప్పారు.ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు టీటీడీ ప్రణాళికమరోవైపు తిరుమల్లో తిరిగే ట్యాక్సీలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు టీటీడీ ప్రణాళికను రెడీ చేస్తోందని టీటీడీ చైర్మన్ వై.వీ.సుబ్బారెడ్డి చెప్పారు. బ్యాంకులతో ఒప్పందం చేసుకుని ప్రైవేట్ టాక్సీ డ్రైవర్లకు సహకారమందించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తిరుమలలోని ట్యాక్సీలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు ముందడుగు వేస్తున్నామన్నారు. అయితే ట్యాక్సీ డ్రైవర్లు ఖరీదైన ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేయలేరు కనుక.. వారికీ టీటీడీ సహకారం అందించనున్నదని పేర్కొన్నారు. ఒన్ టైమ్ ఇన్వెస్ట్ మెంట్ కాబట్టి ట్యాక్సీ డ్రైవర్లకు టీటీడీ సహకారం అందిస్తుందని.. ఒక్కసారి కనుక ఒకసారి వాహనం కొంటే 15 ఏళ్లు వినియోగించుకోవచ్చునని చెప్పారు. 10 నుండి 12 మంది సామర్థ్యం కలిగిన వాహనాలు తయారు చేసే సంస్థల నుండి టెండర్లు పిలుస్తామని టీటీడీ చైర్మన్ వై.వీ.సుబ్బారెడ్డి చెప్పారు.

## పోలీస్ అమరవీరులను స్ఫూర్తిగా తీసుకోవాలి

-ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినం

-భవిష్యత్తు తరాలకు నూతనోత్తేజాన్ని, స్ఫూర్తి నింపడమే ఈ దినం ప్రధాన ఉద్దేశం

-రామగుండం సీపీ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి

మంథని అమరులైన పోలీసుల జీవితాలనే మనం మార్గదర్శకంగా, ఆదర్శంగా మలుచుకుంటు ప్రజాసేవకు, ప్రజల ధన,మాన, ప్రాణాల రక్షణకు పునరాంకితం కావాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. శుక్రవారం రామగుండం కమిషనరేట్ ఆర్మడ్ రిజర్వ్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటుచేసిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా ముఖ్య అతిథిగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, పెద్దపల్లి డిసిపి రూపేష్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ గౌరవందనం తీసుకుని, వివిధ సంఘటనలో ఉగ్రవాదులచే అసాంఘిక శక్తులచే పోరాడి అసువులు బాసిన అమరవీరుల పేర్లను స్మరించుకుంటూ వారి జ్ఞాపకార్థం వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈసంవత్సరం అసువులు బాసిన 264 మంది పేర్లను పెద్దపల్లి డీసీపీ రూపేష్ చదివి వినిపించారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛము ఉంచి నివాళులు అర్పించారు. డీసీపీ రూపేష్ మాట్లాడుతూ అక్టోబర్ 21 -1959 సంవత్సరం లో 20 మంది జవాన్లు కలసి లడక్ ప్రాంతంలో హాట్ స్ట్రింగ్ వద్ద విధులు నిర్వహిస్తుండగా చైనా ఆర్మీ మన వారి పై దాడి చేసి 10 మందిని హతమార్చినదని అప్పటి నుండి దేశ వ్యాప్తంగా విధి నిర్వహణ లో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ ప్రతి ఏడాది అక్టోబర్-21 న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటించడం ఈ పవిత్ర స్థలం నుండి ప్రారంభమైనదన్నారు. ఉగ్రవాదం, తీవ్రవాదం, మతతత్వం వంటి విచ్ఛిన్నకర శక్తులతో నేరాలకు ,ఘోరాలకు పాల్పడే అసాంఘిక శక్తులతో అనుక్షణం పోరాడవలసి రావడంతో పోలీసు ఉద్యోగం కత్తిమీద సాములాగ ఎంతో ప్రమాదకరంగా పరిణమించిందని అన్నారు. అనంతరం రామగుండం సీపీ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగలు మరువలేనివని, వారి త్యాగ ఫలితంగానే ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటున్నారని దేశ రక్షణలో ప్రాణం కంటే విధి నిర్వహణ గొప్పదని చాటిన అమరుల త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రతి ఒక్కరు ఏ ఆపదకైనా ఆశ్రయించేది పోలీసులనే, అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో పోలీసులే ముందుంటారు. ధనవంతులు మొదలు సామాన్యుడి వరకు ప్రతి ఒక్కరూ ప్రతి అవసరానికీ సాయం కోరేది పోలీసులనే, శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే,అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను సంరక్షించేది ,శాంతిభద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్ళను నియంత్రించడం పోలీసు కర్తవ్యం.అంతర్గత భద్రతను కాపాడే పనిలో పోలీసులు ప్రాణాలు సైతం అర్పిస్తున్నారు. ఈ సంవత్సరంలో మన దేశంలో విధి నిర్వహణలో (264) మంది వీరమరణం పొందిన వారందరికీ మనము అందరము శ్రద్ధాంజలి ఘటిస్తున్నామన్నారు. వీరమరణం పొందిన త్యాగమూర్తుల కుటుంబాల సంక్షేమాన్ని, వారికి ఆర్థిక పరమైన ప్రయోజనాలను సర్వస్వం లభింపచేయడం, అయా కుటుంబాలకు మానసిక బలాన్ని అందించటమే పోలీసు అమర వీరులకు మనం అందించే నిజమైన నివాళి అని అన్నారు. త్యాగమూర్తుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైననీత తొందరగా పరిష్కరిస్తాం అని అమరుల కుటుంబాలకు అండగా ఉంటాం అని ఎప్పుడు ఎలాంటి ఇబ్బంది వచ్చినా మమ్మల్ని సంప్రదించవచ్చన్నారు. సంస్మరణ దినోత్సవం రోజున మృతి చెందిన పోలీసు కుటుంబాల సభ్యులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు .అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించారు.కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మోహన్, గోదావరిఖని ఏసీపీ గిరి ప్రసాద్, ట్రాఫిక్ ఏసీపీ బాలరాజ్, ఏసీపీ ఏఆర్ సుందర్ రావు, ఇన్స్పెక్టర్స్, సబ్ఇన్స్పెక్టర్స్, రిజర్వడ్ ఇన్స్పెక్టర్స్, రామగుండము పోలీస్ కమిషనరేట్ పోలీస్ సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం , ఎఒ నాగమణి , సిసి శ్రవణ్ కుమార్, ఎఆర్ , సివిల్ పోలీసు సిబ్బంది మరియు అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీలు చేపట్టిన ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

మంత్రాలయం మంత్రాలయం మండల పరిధిలోని కాచాపురం గ్రామంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సర్పంచ్ . జయమ్మతో సచివాలయం, ఆరోగ్య ఉపకేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజనం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సచివాలయ సిబ్బంది తో కలిసి ఉద్యోగుల తీరు, సంక్షేమ పథకాల అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. పక్కనే శిథిలావస్థకు చేరిన ఆరోగ్య ఉపకేంద్రానికి వెళ్లి అక్కడి సిబ్బంది పని తీరు గురించి తెలుసుకుని పక్కనే నిర్మాణ స్థాయిలో ఉన్న ప్రభుత్వ భవనాల వివరాల ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తుంగభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. సంక్షేమ పథకాలు అమలు, ఉపాధ్యాయుల పని తీరు గురించి విచారించారు. అంతకు ముందు 62 మందికి ఓటిఎస్ పథకం కింద డబ్బులు చెల్లించిన వారికి జగనన్న సంపూర్ణ శాశ్వత గృహ పత్రాలను పంపిణీ చేశారు.

## పోలీసుల సేవలు చిరస్మరణీయం

కాకినాడ, అక్టోబర్ 21, శాంతిభద్రతల పరిరక్షణకు అహర్నిశలూ కృషిచేస్తున్న పోలీసుల సేవలు చిరస్మరణీయమని.. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా పేర్కొన్నారు. శుక్రవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కాకినాడ, పాత జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పోలీసు అమరవీరుల స్తూపం వద్ద రహదారులు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా, కాకినాడ ఎంపీ వంగా గీత, జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, ఎస్పీ ఎం.రవీంద్రనాథ్బాబు, ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, అడిషనల్ ఎస్పీ పి.శ్రీనివాస్ తదితరులు స్తూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి దాడిశెట్టి రాజా మాట్లాడుతూ 2021, సెప్టెంబర్ 1 నుంచి 2022, ఆగస్టు 31 వరకు దేశంలో 264 మంది, రాష్ట్రంలో ఎనిమిది మంది విధి నిర్వహణలో అసువులు బాసారని.. వారి త్యాగాలు మరువలేనివని పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రాష్ట్ర పోలీసు శాఖలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారంచుట్టారని.. సచివాలయ స్థాయిలో మహిళా పోలీసులను నియమించినట్లు తెలిపారు. మహిళల రక్షణ కోసం దిశ యాప్ను తీసుకురావడం జరిగిందని.. ఈ యాప్ డౌన్లోడ్లో కాకినాడ జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానం పొందడం మనకు గర్వకారణమని పేర్కొన్నారు. దీపావళి కానుకగా ముఖ్యమంత్రివర్యులు 6,511 పోలీస్ ఉద్యోగాల భర్తీకి ఆమోదం తెలిపారని.. ఇది చాలా సంతోషకర విషయమన్నారు. శాంతిభద్రతలను కాపాడటంలో పోలీసు యంత్రాంగం కృషిచేస్తోందని.. గంజాయి వంటి వాటిని అదుపులో పెట్టడంలో జిల్లా పోలీసు యంత్రాంగం మంచి పనితీరు కనబరచినట్లు దాడిశెట్టి రాజా పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో అసువులు బాసిన పోలీసుల కుటుంబాలకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.కాకినాడ ఎంపీ వంగా గీత మాట్లాడుతూ 1959, అక్టోబరు 21న ఇండో-టిబెటన్ సరిహద్దులో దేశ రక్షణ విధులు నిర్వహిస్తూ చైనా సైనికుల దాడిని వీరోచితంగా ఎదిరించి ప్రాణాలు కోల్పోయిన సీఆర్పీఎఫ్ పోలీస్ వీరుల త్యాగాలను స్మరించుకుంటూ దేశంలో ఏటా అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. పోలీసుల సంక్షేమానికిరాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని.. చాలా ఏళ్లుగా పోలీసు అమరవీరుల కుటుంబాల ఇళ్ల స్థలాల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని.. నేడు జిల్లా కలెక్టర్, ఎస్పీల కృషితో ఆ దరఖాస్తులను పరిష్కరించి ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేయడం ఆనందించదగ్గ విషయమని ఎంపీ వంగా గీత పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా మాట్లాడుతూ పోలీసు అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు తెలిపారు. అమరవీరుల కుటుంబాలకు ఇళ్ల స్థలాల పట్టాలను నేడు పంపిణీ చేయడం జరిగిందని.. ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన సహాయాన్ని అందించనున్నట్లు వెల్లడించారు. ఎన్నో సవాళ్లు, క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటూ పోలీసులు శాంతి భద్రతలను కాపాడటం వల్లే దేశ ప్రజలు నిశ్చింతగా, నిర్భయంతో జీవిస్తున్నారని.. సమాజం ప్రగతి బాటలో పయనిస్తోందని పేర్కొన్నారు. పోలీస్ శాఖ రేయింబవళ్లు చేస్తున్న ఈ కృషికి ప్రజలందరూ తప్పని సరిగా సహకారం అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు.ఎస్పీ ఎం.రవీంద్రనాథ్బాబు మాట్లాడుతూ అసాంఘిక శక్తులను అరికట్టేందుకు పోలీసులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడుతున్నారని, వారి సేవలు చాలా గొప్పవని పేర్కొన్నారు. పట్టుదల, ఓర్పు, సహనం, సాహసం, త్యాగాలకు మారుపేరుగా పోలీస్ దళాలు నిలుస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో భాగంగా అమరవీరుల కుటుంబాలకు ఆర్థిక సహకారంతో పాటు ఇళ్ల స్థలాల పట్టాలను మంత్రి దాడిశెట్టి రాజా, ఎంపీ వంగా గీత, కలెక్టర్ డా. కృతికా శుక్లా, ఎస్పీ ఎం.రవీంద్రనాథ్బాబు.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి అందజేశారు. కార్యక్రమంలో కాకినాడ ఆర్డీవో బీవీ రమణ, డీఎస్పీ భీమారావు, పోలీసు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రాహుల్ పాదయాత్రలో జేబుదొంగలు

మంత్రాలయం ( విభారె) రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ప్రజలలో ఎంతో ఆసక్తిని రేకెత్తించిందో అదేసమయంలో జేబు దొంగలకు కూడా తమ చేతివాటాన్ని ప్రదర్శించేందుకు గిట్టుబాటు చేసుకునెందుకు కూడా అంతే అవకాశాన్ని కల్పించింది. గురువారం ఎమ్మిగనూరు నుంచి కలదేవకుంటకు చేరుకున్న రాహుల్ పాదయాత్ర మార్గమధ్యంలో కలుదేవకుంటలో చిన్న సభ జరిగింది ఆ సభలో పాత్రికేయులు రాహుల్ పాదయాత్రను సభను చిత్రీకరించాలన్న (కవర్ చేయాలన్న) ఆత్రుతలో పాత్రికేయులు కవరేజీలో నిమగ్నమై ఉంటే కేటుగాళ్లు జేబుదొంగలు మాత్రం తమ చేతివాటాన్ని ప్రదర్శించి రాహుల్ పాదయాత్రలో గిట్టుబాటు చేసుకున్నట్లు కనిపిస్తోంది. ఐదు నిమిషాల వ్యవధిలోనే మంత్రాలయం కే చెందిన ముగ్గురు విలేకరుల ఫోన్లు పర్సులు దొంగిలించబడినట్లు తెలియ వచ్చింది.పాత్రికేయులు సూగురు గ్రామానికి చెందిన శ్రీధర్ స్వామి ,బుదురు గ్రామానికి చెందిన నాగరాజు మనీ పర్సులు మాధవరం గ్రామానికి చెందిన జయరాజు ఈరన్నల విలువైన మొబైల్ ఫోన్లు అలాగే కోసిగికి చెందిన ఇంకొక వ్యక్తికి చెందిన మొబైల్ ఫోన్లు కూడా జేబు దొంగలు కొట్టేసినట్లు సమాచారం . బయటకి వచ్చిన సమాచారం ఇంతవరకే మరి ఇంకా పర్సులు సెల్ఫోన్లు పోగొట్టుకున్న వాళ్ళు బయటికి చెప్పుకోలేకపోయిన వాళ్ళ ఇంకా ఎంతమంది ఉన్నారో మరి ? బాధితులు. రాహుల్ జోడో పాదయాత్ర కాంగ్రెస్ వాళ్లకు లాభం చేకూరిందో లేదో తెలియదు కానీ జేబు దొంగలకు మాత్రం పుష్కలంగా బాగానే గిట్టుబాటయింది. కానీ ఈ దొంగలు ఈ ప్రాంతం వాళ్లు కాదని ఇతర ప్రాంతాలకు చెందిన వారిని స్పష్టంగా

### సెల్ ఫోన్లు పర్సులు కొట్టేసిన వైనం పాదయాత్రలో గిట్టుబాటు చేసుకుంటున్న జేబుదొంగలు

తెలిసిపోయింది .ఎందుకంటే రాహుల్ చూడాలన్న హడావుడిలో పాత్రికేయులు నాయకులు ప్రజలు ఉంటే జేబుదొంగలు మాత్రం వారి చేతివాటాన్ని ప్రదర్శించడానికి అదే అనునైన సమయంగా రెండు మూడు నిమిషాల గ్యాప్ లోనే పర్సులు సెల్ఫోన్లు కొట్టేస్తున్నట్టు సమాచారం. జేబు దొంగల గ్యాంగే ఉన్నట్టు అనుమానం . ఎందుకంటే ఎక్కువ సంఖ్యలో ఫోన్లు పర్సులు తగిలించారంటే ఒకరి వల్ల అయ్యే పని కాదు అది ముఠా సభల వల్ల అయ్యే పని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే కలుదేవకుంటలో జరిగిన రాహుల్ పాదయాత్రలో పాత్రికేయుల పర్సులు సెల్ ఫోన్లు కొట్టేసిన సంఘటన మరి జేబుదొంగలు ఇక్కడితో ఆపుతారో లేకపోతే కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రాహుల్ గాంధీ పాదయాత్ర తో పాటు ఈ జేబుదొంగలు కూడా సరదాగా పాదయాత్ర చేస్తూ తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తారో మరి .అంత జెడ్ ప్లస్ కేటగిరి పోలీసులు అంత భద్రతా ఉన్న రాహుల్ పాదయాత్రలో కూడా ఇలాంటి విలువైన పర్సులు విలువైన సెల్ఫోన్లు దొంగిలించడం నిజంగా విచారకరమే మరి. ముందు ముందు పాదయాత్రలో కూడా ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులపై ఎంతైనా ఉంది. ఇంతకీ చాలా రోజుల తర్వాత జేబుదొంగలకు సరైన వేదిక దొరికింది. ఇంకొన్నాళ్ళు అప్రతిహతంగా తమ చేతివాటానికి మంచి వేదికనే ఈ రాహుల్ పాదయాత్ర.

# నంద్యాల జిల్లాలో అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన జిల్లా ఎస్పీ

నంద్యాల జిల్లా బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయం నందు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు జిల్లా ఎస్పీ శ్రీ కె రఘువీర్ రెడ్డి ఎఖూ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగనిరతిని సంస్కరించుకొనుటకు ప్రతి సంవత్సరము అక్టోబర్ 21 వ తేదీని పోలీసు అమరవీరుల సంస్మరణ దినముగా పరిగణిస్తున్నాము . దేశ మరియు రాష్ట్ర భద్రత కోసం పగలనక, రేయనక విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బంది డ్యూటిని విజయవంతముగా నిర్వహించడములో భాగంగా తమ ప్రాణాలను తృణప్రాయంగా భావించి ప్రజల శ్రేయస్సుకై ప్రాణాత్యాగం చేశారు, చేస్తూనే ఉన్నారు.ఈ త్యాగాలను, సేవలను సింహావలోకనం చేసుకుంటూ సేవ యొక్క అర్థాన్ని, పరమర్థాన్ని గుర్తిస్తూ వీరిని కొనియాడుట మన అందరి కర్తవ్యము. 1959 అక్టోబరు 21 వ తేదీన భారత్ - చైనా సరిహద్దు లధఖ్లోని హాట్ స్ప్రింగ్ వద్ద పహారాలో ఉన్నటువంటి 10 మంది సి.ఆర్.పి.ఎఫ్ జవానులపై చైనా చొరబాటుదారులు దాడి చేయగా ధైర్యసహసాలతో వారిపై ప్రతి దాడి చేస్తూ తమ చివరి రక్తపుబొట్టు వరకు పోరాడి వీరమరణం పొందినారు.స్వాతంత్ర్యం తరువాత దేశభద్రత కోసం పోలీసులు ప్రాణాలు అర్పించిన మొట్టమొదటి సంఘటన అది. అప్పటి నుండి ప్రతి సంవత్సరము విధినిర్వహణలో మరణించిన పోలీసువారి జ్ఞాపకార్థం అక్టోబర్ 21వ తేదిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినముగా జరుపుకొనుచున్నాము. ఒకరి కోసం చేసే త్యాగం ఉన్నతమైనదైతే ప్రజారక్షణ కోసం చేసే త్యాగం మహోన్నతమైనది. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా విధినిర్వహణలో పోలీసుల వీరమరణాల సంఖ్య ప్రతి సంవత్సరం పెరుగుతూనే ఉంది . పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటున్నాము. జిల్లా పోలీసు యంత్రాంగం తరుపున మనమంతా ఈ రోజును "పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తూ" అమరులైన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ జోహార్లు అర్పిస్తున్నామన్నారు01.09.2021నుండి 31.08.2022నాటికి దేశవ్యాప్తంగా 261మంది పోలీసులు వీరమరణం పొందినారని తెలియజేశారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మనజీర్ జిల్లాని సామాన్ గారు మాట్లాడుతూ పోలీసుల అమరవీరుల త్యాగాలు మరువలేనివని ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసులు మాత్రం మేల్కొని కాపలా కాస్తుంటారని శాంతి భద్రతల పరిరక్షణ మరియు ప్రజల శ్రేయస్సు ధ్యేయంగా పనిచేస్తూ ఉంటారని మరియు పోలీస్ వ్యవస్థ టెక్నాలజీని ఉపయోగించుకోవాలని వాటి వలన నేర పరిశోధనకు ఎక్కువగా ఉపయోగపడుతుందని తెలియజేశారుఏదైనా నేరం జరిగినప్పుడు నేరం జరిగిన ప్రదేశంలో పోలీసులు ఉన్నారు అంటే మాకు ఒక ధైర్యం వారు ఎలాగైనా నేరస్థులను పట్టుకుంటారని అనే నమ్మకం ఉందని నమ్మకాన్ని అలాగే కొనసాగించాలని కోరుకుంటా ఉన్నామని కలెక్టర్ గారు తెలిపారు అదేవిధంగా పోలీసులు ఉదయం నుంచి రాత్రి వరకు డ్యూటీలలో ఉంటూ కుటుంబ పరంగా ఎన్నో త్యాగాలు చేయవలసి ఉంటుంది. ఆ త్యాగం సమాజానికి చాలా అవసరం ఈ విషయం కుటుంబంలోని వారికి తెలియదు వారు అక్కడ త్యాగం చేయడం వల్లనే సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ జరుగుతుందని ఈ సందర్భంగా పోలీస్ కుటుంబాల వారిని కూడా గౌరవించాలని వారికి సెల్యూట్ చేస్తున్నామని కలెక్టర్ గారు తెలిపారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ గారు అమరవీరుల త్యాగాలను చిన్న కవిత రూపంలో ఓ పోలీసన్న నీకు నీరాజనం అంటు... అలుపు లేదు సొలుపు లేదు ఆకలి దప్పులు లేవు పగలనాకా రేయనక భార్యా పిల్లలు అనక ప్రజల ప్రాణ రక్షణకై నీ ప్రాణం పణముగపబెట్టి చిరునవ్వుతో చీవాట్లను అలవాటుగా స్వీకరించి భరతమాత రక్షణకై పాటుపడుచున్నవా పురిటి గడ్డ రుణం తీర్చ ప్రతిన నీవు పూనావా.... ఓ పోలీసన్న నీకు నీరాజనం భయం లేదు బాధ లేదు అధైర్యం అసలే లేదు అర్థరాత్రి గస్తీలో అనునిత్యం ఆరాటం కరుడుగట్టిన నేరగాళ్లలో ప్రతిరోజు సహవాసం.. నిరంతరం పెరుగుచున్న రౌడీమూకల రాజ్యం ఆదమరిచి ఉన్నవా ఆగమైపోతావు .... నీ భార్యాబిడ్డలకు దూరమైపోతావు ఓ పోలీసన్న నీకు నీరాజనం పోరుగు దేశ ప్రోద్బలంతో పెరుగుచున్న టెర్రరిజం, అంతర్గత అశాంతిని రేపుచున్న నక్సలిజం.... ప్రత్యేక రాజ్య కాంక్షతో రగులుచున్న ఈశాన్యం, అనునిత్యం అగ్నిగుండం అస్సాం వేర్పాటువాదం, ఆరని రావణ కాష్ఠం ఈ నీ కాశ్మీరం కాదేది దూరం నీ బ్రతుకును కడతీర్చుటకు నీ భార్య బిడ్డల కలలను బుగ్గిపాలు చేయుటకుఓ పోలీసన్న నీకు నీరాజనం జైహింద్ ...

# ప్రతి గడపకు సంక్షేమ పథకాలు

### యంఎల్ ఏ.బాలనాగిరెడ్డి

మంత్రాలయం అర్హతనే ప్రామాణికంగా ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని వైఎస్సార్ సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు వై. బాలనాగిరెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రాలయం మండల పరిధిలోని కాచాపురం గ్రామంలో మూడవ రోజు సర్పంచ్ జయమ్మ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర యూత్ కమిటీ సభ్యులు ప్రదీప్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి గడపగడపకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. లబ్దిదారులకు బుక్ లెట్ ను అందజేసి పథకాల వివరాలను చదివి వినిపిస్తు గడగడపకు కు వెళ్లారు. సాంకేతిక కారణాల వల్ల కొంత మంది కి సంక్షేమ పథకాలు అందడం లేదని వెంటనే అందేలా చూడాలని ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి సచివాలయ ఉద్యోగులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ జి. భీమిరెడ్డి, ఇన్ చార్జ్ విశ్వనాథ్ రెడ్డి నాయకులు కృష్ణ రెడ్డి, బాబిరెడ్డి, పెట్రోలు బంక్ శీనన్న, పీఏ వెంకట్రామి రెడ్డి మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు పోలీస్



నందికొట్కూరు అక్టోబర్ 21 = దేశం నిద్రలో ఉంటే పోలీస్ మేలుకొని శాంతి భద్రతల పరిరక్షణకై కాపలా కాస్తుంటారు ఎండ వాన పగలు రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండుగ పబ్బాన్ని సైతం త్యాజించి ప్రజల రక్షణ కోసం పనిచేస్తాడు 1959 అక్టోబర్ 21న చైనా దేశం లడక్ సరిహద్దు ప్రాంతంలో దురాక్రమనకు పాల్పడితే భారత సైన్యం సమర్థ వంతంగా తిప్పి కొట్టేందుకు విధి నిర్వహణలో ఉన్న పదిమంది సిఆర్పిఎఫ్ జవాన్ లు సైనిక యోధులు వీరోచితంగా పోరాడే అసువులు బాషారు ప్రజల రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి వీర మరణం పొందిన పోలీస్ అమరవీరులకు అక్టోబర్ 21న భారతావని ఆరు దశాబ్దాలుగా

**పోలీసులు త్యాగధనులు**
**= ప్రజల కోసం జీవించి మరణించి అమరులు**
**= ప్రాణాలను పణంగా పెట్టే వీరులు**
**= త్యాగాలను స్పందించుకుందాం**
**= సమాజ శ్రేయస్సై సమిధలు అవుతున్న**
**= పోలీస్ అమర వీరులారా జోహార్ జోహార్**
**= శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం కాపలా**
**= పట్టణంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం**

నివాళులు అర్పిస్తోంది శాంతి పద్ధతుల పరిరక్షణ వారి లక్ష్యం ప్రజా శ్రేయస్సు వారి దేయం అందుకు ఎంతటి త్యాగానికైనా వే రవని ధైర్యం వారి సొంతం ఈ క్రమంలో కంటిమీద కునుకు లేకుండా విధులు నిర్వహిస్తూ శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో తమ ప్రాణాలు సైతం తృణ పాయంగా త్యాజించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేని వని సమాజం యోగక్షేమాల కోసం బంధాలు బంధుత్వాల లను చివరికి తమ ప్రాణం కూడా లెక్కచేయకుండా వీధి నిర్వహణలో ప్రాణాలర్పించిన త్యాగమూర్తులకు శతకోటి నిరాజనాలు పోలీస్ అమరవీరుల దినోత్సవ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారు తాగాలని సంచుకుందాం

# అను ఇమ్మాన్యుయేల్ తో డేటింగ్ పై అల్లు శిరీష్ స్పందన..!



ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ కుమారుడిగా.. స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ తమ్ముడిగా ఇండస్ట్రీలో అడుగుపెట్టిన శిరీష్.. హీరోగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకునే విధంగా సినిమాలు చేస్తున్నారు. పెద్ద సినీ ఫ్యామిలీ నుంచి వచ్చినప్పటికీ.. కమర్షియల్ సినిమాలు - స్టార్ డైరెక్టర్ల వెనుక పరుగులు తీయకుండా కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాల్లో నటించే ప్రయత్నం చేస్తూ వస్తున్నాడు. అయితే సినిమాల నుండి దాదాపు రెండేళ్లకు పైగా విరామం తీసుకున్న శిరీష్.. ఇప్పుడు 'ఊర్వశివో రాక్షసివో' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు.'ఏబీసీడీ' సినిమా తర్వాత అల్లు శిరీష్ సోషల్ మీడియాకు కూడా కాస్త దూరంగా ఉంటూ వచ్చాడు. అంతేకాదు టాలీవుడ్ లో కంటే ముంబైలోనే ఎక్కువగా కనిపిస్తుండటంతో అనేక ఊహాగానాలు వినిపించాయి. మధ్యలో 'విలాయతి శరాబ్' అనే హిందీ మ్యూజిక్ ఆల్బమ్ తో పలకరించడంతో.. బాలీవుడ్ పై ఫోకస్ పెడుతున్నాడేమో అని కూడా అనుకున్నారు. అంతేకాదు బాంబేలో 'అల్లు ఎంటర్టైన్మెంట్స్' పనులు చూసుకుంటున్నారని వార్తలు వచ్చాయి. అయితే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన శిరీష్.. ముంబైలో ఎక్కువ సమయం గడపడానికి గల కారణాన్ని తెలిపారు.ప్రొడ్యూసర్ కొడుకైన అల్లు శిరీష్ సినిమాల్లోకి రాకముందు నుంచే ఇనోవేటివ్ గా ఆలోచిస్తూ వచ్చాడు. అప్పట్లోనే 'నాన్ స్టాప్' అనే తన ఫ్రెండ్స్ తీసుకొచ్చిన వెబ్ సైట్ కు సపోర్ట్ గా నిలిచినా అల్లు వారబ్బాయి.. గీతా ఆర్ట్స్ కు ఫస్ట్ యూట్యూబ్ ఛానల్ - 'గజినీ' 3డి వీడియో గేమ్ - 'జల్సా' మొబైల్ గేమ్ వంటివి రూపొందించడంలో ముఖ్య పాత్ర పోషించారు. అలానే 'సౌత్ స్కోప్' అనే సెలబ్రిటీ మ్యాగజైన్ ను కూడా నిర్వహించారు. తర్వాతి రోజుల్లో దాన్ని వేరే వాళ్ళకి అమ్మేసినట్లుగా శిరీష్ తెలిపారు. హైదరాబాద్ నుంచి పూర్తిగా తానేమీ ముంబైకి షిఫ్ట్ అవ్వలేదని అల్లు శిరీష్ చెప్పారు. ప్రస్తుతం తన తండ్రితో పాటుగానే ఉంటున్నానని.. అక్కడికి ఇక్కడికి వెళ్లొస్తున్నాని అన్నారు. నెలలో 20 రోజులు అక్కడ 10 రోజులు ఇక్కడ ఉంటూ వస్తున్నాను.. హైదరాబాద్ లో తక్కువ ఉండటం వల్ల ఏవేవో గాసిప్స్ వచ్చాయని పేర్కొన్నారు. బాంబేలో ఎందుకు ఉండాల్సి వచ్చిందనే దానిపై స్పందిస్తూ.. అక్కడ తన ఫ్రెండ్స్ తో కలిసి ఓ వెంచర్ స్టార్ట్ చేయడానికి ప్లాన్ చేస్తున్నామని తెలిపారు.ఆ వెంచర్ కోసమే ముంబైలో ఉండాల్సి వచ్చిందని.. అది పూర్తవ్వడానికి కాస్త సమయం పడుతుందని చెప్పారు. లాక్ డౌన్ లో టైం దొరకడంతో దాని మీద దృష్టి పెట్టానే తప్ప.. సినిమాలు వదిలేయలేదని శిరీష్ స్పష్టం చేసారు. ఫ్యామిలీతో అంతా సరిగ్గా లేదని.. తండ్రితో దూరం పెరిగిందని.. అందుకే ముంబైలో ఉంటున్నాడనే రూమర్స్ ని కొట్టి పారేసాడు. తన ఫాదర్ తో చాలా క్లోజ్ గా ఉంటానని.. ప్రతీ రోజూ మెసేజులు ద్వారా టచ్ లో ఉంటామని.. వారానికి నాలుగైదు సార్లు మాట్లాడుకుంటామని తెలిపారు.తన తండ్రి ఏ విషయమైనా ఫ్యామిలీలో ఫస్ట్ షేర్ చేసుకునేది తనతోనే అని.. అసలు అలాంటి రూమర్స్ ఎలా వస్తాయో అర్థం కావడం లేదని అన్నారు. ఈ సందర్భంగా గత కొంతకాలంగా హీరోయిన్ అను ఇమ్మాన్యుయేల్ తో డేటింగ్ చేస్తున్నారనే రూమర్స్ పైనా శిరీష్ స్పందించారు. ఇద్దరు కలిసి సినిమా చేస్తున్నప్పుడు అలాంటివి రావడం కామన్ అని సింపుల్ గా చెప్పేసారు. 'ఊర్వశివో రాక్షసివో' ట్రైలర్ లో షాట్స్ చూసి అలా అనుకొని ఉండొచ్చని.. అంతేకానీ తాము డేటింగ్ చేయడం లేదని శిరీష్ స్పష్టం చేసారు. తదుపరి ప్రాజెక్ట్స్ పై మాట్లాడుతూ ఇంకా ఏదీ లాక్ చేయలేదని తెలిపాడు.ఇకపోతే అల్లు శిరీష్ - అను ఇమ్మాన్యుయేల్ జంటగా నటించిన 'ఊర్వశివో రాక్షసివో' సినిమా రిలీజ్ కు రెడీ అయింది.

# సాగరకన్య టాలీవుడ్ రీ ఎంట్రీకి రెడీ..!

కొత్త కథానాయికలు ఎంతమంది వచ్చినా బాలీవుడ్ లో ఎవర్ గ్రీన్ హీరోయిన్స్ ఎప్పటికీ ఒకేరకమైన క్రేజ్ కొనసాగిస్తుంటారు. వారు సినిమాలు చేసినా చేయకపోయినా సరే వాళ్ల పాపులారిటీ ఏమాత్రం తగ్గదు.అలాంటి బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ లో ఒకరు శిల్పా శెట్టి అడపాదడపా సినిమాలు చేసినా బుల్లితెర మీద ఆమె సందడి చేస్తుంది. కేవలం బాలీవుడ్ సినిమాలే కాకుండా సౌత్ సినిమాలు ముఖ్యంగా తెలుగు సినిమాల్లో కూడా నటించి ఇక్కడ ప్రేక్షకులను అలరించింది శిల్పా శెట్టి. వెంకటేష్ తో సాహసవీరుడు సాగరకన్య.. మోహన్ బాబుతో వీడెవడండీ బాబు.. నాగార్జునతో ఆజాద్ సినిమాల్లో నటించిన శిల్పా శెట్టి బాలకృష్ణతో భలేవాడివి బాసు సినిమాలు చేసింది. బాలీవుడ్ లో స్టార్ స్టేటస్ తో కొన్నాళ్లు తన హవా కొనసాగించిన శిల్పా శెట్టి అవార్డులు రివార్డులతో ఇండియన్ ఆడియన్స్ ని మెప్పించింది. ప్రత్యేకంగా ఇప్పుడు ప్రేక్షకులను అలరిస్తున్న బిగ్ బాస్ షో మూలమైన బిగ్ బ్రదర్ షోలో ఇండియా నుంచి ఆమె పాల్గొన్నది.వయసు మీద పడుతున్నా కూడా అమ్మడు గ్లామర్ విషయంలో మేటి హీరోయిన్స్ కి పోటీ ఇచ్చేలా ఉంది. బాలీవుడ్ లో 7 ఏళ్ల దాకా కెరియర్ గ్యాప్ ఇచ్చిన శిల్పా శెట్టి రీసెంట్ గా నికమ్మ హంగామా 2 సినిమాల్లో నటించింది. టాలీవుడ్ సినిమాలు ఇప్పుడు పాన్ ఇండియా క్రేజ్ తెచ్చుకున్న సందర్భంగా మళ్లీ తెలుగు సినిమాల్లో నటించాలని చూస్తుంది శిల్పా శెట్టి. ఇప్పటికే మహేష్ త్రివిక్రం కాంబోలో వస్తున్న మూవీలో ఆమెని తీసుకున్నట్టు టాక్.ఒకప్పటి హీరోయిన్స్ ని తన సినిమాల్లో బలమైన పాత్రలు ఇచ్చి వారికి.. వారి వల్ల సినిమాకు క్రేజ్ వచ్చేలా చేస్తాడు త్రివిక్రం. మరి ఆయన సినిమాలో శిల్పా శెట్టి ఫిక్స్ అయితే మాత్రం ఆమె పాపులారిటీకి తగిన పాత్ర ఇస్తారని ఆశించవచ్చు. ఇదేకాకుండా కొరటాల శివ తారక్ కాంబో సినిమాలో వస్తున్న ప్రాజెక్ట్ లో కూడా శిల్పా శెట్టి నటిస్తుందని అంటున్నారు.ఈ రెండు సినిమాల్లో ఏ ఒక్కటి ఫిక్స్ అయినా శిల్పా శెట్టికి మళ్లీ తెలుగులో అవకాశాల ద్వారాం తెరచుకున్నట్టే లెక్క. ప్రస్తుతం బాలీవుడ్ లో కూడా సుఖీ మూవీలో శిల్పా శెట్టి నటిస్తుంది.






# ఐర్లాండ్ చేతిలో వెస్టిండీస్ ఘోర పరాజయం.. టోర్నీ నుంచి అవుట్



ఐర్లాండ్‌తో జరిగిన డూ ఆర్‌డై మ్యాచ్‌లో 9 వికెట్ల తేడాతో విండీస్ ఘోర పరాజయం పాలైంది.ఈ ఓటమితో టీ20 ప్రపంచకప్-2022 నుంచి వెస్టిండీస్ నిష్క్రమించింది. 147 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఐర్లాండ్ కేవలం ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి 17.3 ఓవర్లలోనే ఛేధించింది.ఐరిష్ బ్యాటర్లలో ఓపెనర్లు పాల్ స్టిర్లింగ్(43 బంతుల్లో 65 నాటౌట్), బల్బిర్నీ(37) పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడారు. అదే విధంగా వికెట్ కీపర్ టక్కర్(45) పరుగులతో రాణించాడు. ఇక విండీస్ బౌలర్లలో హోసన్ ఒక్క వికెట్ సాధించాడు. కాగా అద్భుతమైన విజయం సాధించిన ఐర్లాండ్ సూపర్-12 అర్హత సాధించింది.ఇక తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 146 పరుగులు చేసింది.విండీస్ బ్యాటర్లలో బ్రాండన్ కింగ్(62 నాటౌట్) అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. విండీస్ కెప్టెన్ పూరన్ మరోసారి నిరాశపరిచాడు. ఈ మ్యాచ్‌లో పూరన్ కేవలం 13 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్‌కు చేరాడు. ఇక ఐర్లాండ్ బౌలర్లలో డెల్నీ మూడు, మెక్‌గ్రాతి, సిమి సింగ్ తలా వికెట్ సాధించారు.

విజయం దిశగా ఐర్లాండ్

వెస్టిండీస్‌తో కీలక మ్యాచ్‌లో ఐర్లాండ్ విజయం దిశగా ఐర్లాండ్ అడుగులు వేస్తోంది. 12 ఓవర్లు ముగిసే సరికి ఐర్లాండ్ వికెట్ కోల్పోయి 110 పరుగులు చేసింది. ఐర్లాండ్ విజయానికి 42 బంతుల్లో 32 పరుగులు కావాలి.

తొలి వికెట్ కోల్పోయిన ఐర్లాండ్

73 పరుగులు వద్ద ఐర్లాండ్ తొలి వికెట్ కోల్పోయింది. 37 పరుగులు చేసిన బల్బిర్నీ.. హోసన్ బౌలింగ్‌లో పెవిలియన్‌కు చేరాడు.

దూకుడుగా ఆడుతోన్న ఐర్లాండ్.. 6 ఓవర్లకు 64/0




147 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఐర్లాండ్ దూకుడుగా ఆడుతోంది. 6 ఓవర్లు ముగిసే సరికి వికెట్ నష్టపోకుండా ఐర్లాండ్.. వికెట్ నష్టపోకుండా 64 పరుగులు చేసింది. క్రీజులో పాల్ స్టిర్లింగ్(32), ఆండ్రూ బల్బిర్నీ(31) పరుగులతో ఉన్నారు.

3 ఓవర్లకు ఐర్లాండ్ స్కోర్: 31/0

3 ఓవర్లు ముగిసే సరికి ఐర్లాండ్ వికెట్ నష్టపోకుండా 31 పరుగులు చేసింది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190